నవతెలంగాణ
సోపతి
13 ఫిబ్రవరి 2022



ప్రేమ వాంగ్మూలం





# సప్త స్వర సుందరి
# స్వర్ణ రాగ మంజరి

epaper.navatelangana.com

భారతదేశంలోనే అరుదైన జాతరలలో ఒకటైన మేడారం సమ్మక్క సారలమ్మల జాతర రెండేండ్లకొకసారి జరిగే గిరిజనోత్సవంగా ప్రసిద్ధి చెందింది. ప్రస్తుత ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరిగే 'సమ్మక్క- సారలమ్మ' జాతరకు ఎంతో విశిష్టత ఉంది. ఆదివాసీల శౌర్యానికి, సంప్రదాయాలకు కట్టుబాట్లకు నిదర్శనంగా మారింది ఈ పండుగ. గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా సమ్మక్క సారలమ్మలు చరిత్రలో నిలిచిపోయారు.ఆ ఆచారం విశ్వవ్యాప్తమై నేడు గిరిజనులే కాక గిరిజనేతరులు ఇతర రాష్ట్రాల వారు తరలివచ్చి మొక్కుబడులను చెల్లించుకుంటున్నారు. ఇలా భిన్న సంస్కృతుల కూడలిగా మారిన మేడారం చిత్రాలివి..

- అరవింద్ ఆర్య, 70972 70270









epaper.navatelangana.com

నవతెలంగాణ
సోపతి
13 ఫిబ్రవరి 2022




లోపలి పేజీల్లో...



కవర్ స్టోరీ... 10

సప్త స్వర సుందరి - స్వర్ణ రాగ మంజరి

- వంశీకృష్ణ



కథ... 5

ప్రేమ వాంగ్మూలం

- ఎం. విప్లవ కుమార్

ఈ వారం కవిత్వం... 22

సమాధుల ఉదయాలు

- బండారి రాజ్ కుమార్

తోపుడు బండి ...

- కందాళై రాఘవాచార్య

నెమలీక... 19

పిల్ల కుందేలు ధైర్యం!

- ఏడుకొండలు కళ్ళేపల్లి

ప్రత్యేక వ్యాసం... 23

చైతన్య విజ్ఞాన కెరటం

చిలుకూరు బాపూజీ గ్రంథాలయం

- డా॥ రవి కుమార్ చేగొని

18 స్వాతంత్ర్యోద్యమ సాహితీకారులు...

కొమర్రాజు తెలంగాణ చైతన్యానికి మహారాజు

- ఘనపురం సుదర్శన్

కెరీర్... 26

"కెరీర్ గ్యాప్‌ను అధిగమించడం ఎలా?"

- డా॥ బెల్లి యాదయ్య

మన బాల సాహితీ శిఖరాలు

'బాలగీతాంజలి' కర్త నీలా జంగయ్య

- డా॥ పత్తిపాక మోహన్

15

సందర్భం... 29

లతా గాత్రం స్వర రాగ గంగా ప్రవాహం

-పొన్నం రవిచంద్ర



epaper.navatelangana.com

# సమస్య 'హిజాబ్' కాదు



ముస్లిం కుటుంబాలలో ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుకోవటమే చాలా తక్కువ. అట్లాంటిది వారి దుస్తులను బట్టి విద్యను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం. విద్యా సంస్థల యూనిఫారమ్‌తో పాటుగా వాళ్ళు హిజాబ్‌ను ధరించారు. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తూ వున్నది.

**క**ట్టు బొట్టు, వస్త్రధారణ, ఆహార సంప్రదాయాలు, మన దేశంలో అనేకరకాలుగా వున్నాయి. ముఖ్యంగా ఆహార్యం రాష్ట్రానికోతీరు, ప్రాంతానికోతీరుగా వుంటుంది. ఏ ప్రాంతానికి వెళితే ఆ ప్రాంతపు వేశ ధారణతో కనపడే మన ప్రధాని మోడిగారిని చూస్తే ఎంత వైవిధ్య ఆహార్య సంప్రదాయమో మనది అనేది అర్థమవుతుంది. ఇది కొన్ని వందల, వేల సంవత్సరాలుగా సాగుతోంది. వేసుకునే బట్టల తీరు ఒక సమస్య ఎప్పుడూ కాలేదు. అయితే సమాజంలోని పితృస్వామిక వ్యవస్థ స్త్రీలపై కొన్ని ఆంక్షలు, నియమాలు విధిస్తూ వచ్చింది. అవి కొందరు పాటిస్తూ, కొందరు తమ ఇష్టం మేరకు మార్చుకుని వస్తున్నారు. కొందరు మత సంప్రదాయాల ప్రకారమే దుస్తులు ధరిస్తున్నారు. ఇవన్నీ వ్యక్తిగతమైన హక్కులు, ఇప్పుడు ముస్లిం విద్యార్థినులు ధరించే హిజాబ్ వివాదస్పదం చేయటం వెనుక రాజకీయాంశాలు దాగి వున్నాయి.

కర్ణాటకలోని ఉడిపి జిల్లాలో ఒక విద్యా సంస్థలో హిజాబ్ ధరించి కళాశాలలోకి రాకూడదని విద్యాసంస్థ అధికారులు చెప్పటం వల్ల సమస్య మొదలయింది. హిజాబ్ అంటే ఆడ పిల్లలు తమ తల వెంట్రుకలు మెడ కనపడకుండా కట్టుకునే వస్త్రం. దీన్ని వారు ఎప్పటి నుంచో కట్టుకు వస్తున్నారు. అయితే ఇప్పుడే ఎందుకు సమస్య చేశారు? ఇక కాషాయమూకలు విద్యార్థులలో మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కాషాయ తలపాగలు, కండువాలు సప్లయిచేసి జై శ్రీరామ్ నినాదాలు ఇప్పించారు. ధరించే దుస్తులకు కూడా మతందురహంకారాన్ని ఆపాధించి వ్యతిరేకతను ప్రోత్సహించడం కండ్ల ముందే జరిగిపోతున్నది.

ముస్లిం కుటుంబాలలో ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుకోవటమే చాలా తక్కువ. అట్లాంటిది వారి దుస్తులను బట్టి విద్యను నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధం. విద్యా సంస్థల యూనిఫారమ్‌తో పాటుగా వాళ్ళు హిజాబ్‌ను ధరించారు. కర్ణాటకలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు శతవిధాలా ప్రయత్నిస్తూ వున్నది. కాషాయి కండువాలు వేసుకున్న గుంపు ఒంటరిగా విద్యాలయంలోకి వస్తున్న ఒక ముస్లిం విద్యార్థిని చుట్టు చేరి గేలిచేయటం, ఆ అమ్మాయి గత్యంతరంలేని స్థితిలో అల్లాహూ అక్బర్ అని దేవుని పేరును ఉచ్చరించటం, ధైర్యంగా కళాశాలలోకి వెళ్ళడం ప్రతిఘటనా స్ఫూర్తికి నిదర్శనం. ఆ తర్వాత ఆ అమ్మాయి, తనను గేలిచేసి నిలువరించే వారిపై ఎలాంటి చర్య తీసుకోవద్దని, ఎవరినీ అలా ఇక ముందు చేయొద్దని చెప్పటం గమనించాల్సిన విషయం

అంతే కాదు ఈ సందర్భంగా ఒక విద్యాసంస్థలో జాతీయ జెండాను తీసేసి దాని స్థానంలో కాషాయ జెండాను ఎగరేయటం సంఘటన చూస్తున్నప్పుడు, రాజ్యాంగంపైన, జాతీయ జెండాపైన, దేశంపైన, కాషాయ వర్గాలకు ఎంత గౌరవం వున్నదీ అర్థమవుతున్నది. లౌకిక ప్రజాస్వామిక దేశంలో ఇలాంటి సంఘటనలను చూస్తూ ఊరుకోవడం ప్రభుత్వాలకు తగని పని. మన దేశపు సంప్రదాయానికి పూర్తిగా వ్యతిరేకమయినది.

మన విద్యాలయాల్లో అనేక సమస్యలున్నాయి. ఆడ పిల్లలకు కనీస సౌకర్యాలు లేనివి ఎన్నో. చదువుకున్నాక ఉద్యోగాలు లేవు. ఒక వైపు పరిశ్రమలు మూతపడి ఉపాధి పడిపోయింది. ప్రభుత్వ సంస్థల ప్రయివేటీకరణతో ప్రభుత్వ ఉద్యోగాలూ కొల్పోతున్నాము. జీవన పరిస్థితులు దుర్భరమవుతున్నాయి. వీటినేవి పరిష్కరించకపోగా కలిసిమెలసి వుండే విద్యార్థుల మధ్య చిచ్చు పెట్టి అలజడి సృష్టించడం సమస్యలను పక్కతోవ పట్టించడమే. మత ఉన్మాదంలోకి ప్రజలను తీసుకుపోతే వాళ్ళ అధికారం పదిలంగా చూసుకోవచ్చన్న ఆలోచన తప్ప హిజాబ్ అనేది ఒక నెపం మాత్రమే.

epaper.navatelangana.com

# ప్రేమ వాంగ్మూలం

- ఎం. విప్లవ కుమార్, 9515225658



నాకు కుల ప్రమాదం ఏంటో ఎదురయ్యాకనే తెలిసొచ్చింది. కులం అనే విషంతో ఎంతటి ప్రేమనైనా బ్లాక్ మెయిల్ చేయగలరు. కుల బంధు సమేత మృత జన గణ మన పాడగలరు. నిన్ను నన్నూ సజీవ సమాధి చేయడానికి కూడా వెనుకాడరని తేలిపోయింది. నీకు నీ ప్రేమ బ్రతకడం ముఖ్యమా? ప్రేమికుడు బ్రతకడం ముఖ్యమా? అనే ప్రశ్న నా పై పిడుగులా పడడంతో నా పసి ప్రేమ ప్రేమికుడే బ్రతకాలని కోరుకుంది! ఈ ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన రోగం క్యాస్ట్ కాన్సరే అని అర్థమైంది. అలా మనం విశాఖపట్నం వెళ్ళాల్సిన రెండురోజుల ముందే నేను ఇంకొకరిని చేసుకోవాలని నిర్ణయం చేసి ఒప్పించనైనది. కాబట్టి మనసులోపలి విషయం తెలపని బాధ నాకు మిగలొద్దని నీకు రాస్తున్న ప్రేమ వాంగ్మూలం ఇది.

దయచేసి వినండి. ట్రైన్ నంబర్ 17016 సికింద్రాబాద్ నుంచి భువనేశ్వర్ వెళ్ళు విశాఖ ఎక్స్ప్రెస్ మరికొద్ది సేపట్లో ఒకటో నెంబర్ ప్లాట్‌ఫాం మీదకు వస్తుంది. అనే ఎనౌన్స్‌మెంట్ వినిపిస్తుంది. కానీ అతడు ఎదురుచూస్తున్న అమ్మాయి ఇంకా రాలేదు. ఇకరాదని నిర్ణయించుకున్నాడో ఏమో! ఒక్కొక్క అడుగేస్తూ కాయిన్ బాక్స్ టెలీఫోన్ దగ్గరకెళ్ళాడు. ఒకచేతిలోకి రిసీవర్ తీసుకుని ఇంకోచేత్తో 08680 అని ఒక్కొక్క నంబర్ నొక్కుతున్నాడు. "సిరిగల్లా భారతదేశం తమ్ముడా తాకట్టు పెట్టబడ్డది తమ్ముడా" అని విద్యార్థులెత్తుకున్న పాటతో రైల్వేస్టేషన్ హోరెత్తుతుంది. ఆ పాటకు పోటీపడి మోగుతుంది డప్పు. ఆ చప్పుడును మించి వినిపిస్తుంది గుండె చప్పుడు. అందుకే అవతల రింగ్ అవుతున్న ఫోన్ స్పష్టంగా వినిపించేలా రిసీవర్‌ను చెవుకు అదిమిపట్టుకున్నాడు. ఇంతలో ఫోన్ లిఫ్ట్ చేశారు.

"హలో ఎవరూ?"

దూదిపూలలాంటి పాదాలతో అటూ ఇటూ పరుగెడుతుంది ఒక చిన్నపాప. ఆ పాప కాళ్ళకున్న పట్టీలు తను అమ్మాయి అని ఇప్పటి నుంచే గుర్తుచేస్తున్నట్టు మోగుతున్నాయి. ఆ చప్పుడు వింటున్న బస్ ఎన్నో మూల మలుపులు తిరుగుతూ వెళ్తుంది. రోడ్డుకు ఇరువైపులా వేపచెట్లున్నాయి. చిక్కనైన వాటినీడ రోడ్ పై పడుతుంది. మబ్బులను చీల్చుకువెళ్ళే ఎయిర్ బస్ లాగే చెట్ల నీడల్లోనుంచి దూసుకెళ్తుంది ఎర్రబస్సు.

కాల్వ దాటి, ఏరు దాటి ఊరు దగ్గరకు చేరింది బస్సు. అప్పటివరకు చదువుతున్న ప్రజాశక్తి పేపర్ మల్చి డైరీలో పెట్టుకుని స్పీడ్ బ్రేకర్ దగ్గర స్లో అవడంతో అక్కడే బస్ దిగాడు ప్రభాత్. పచ్చనిచెట్ల మధ్యలో ఉన్న ఫంక్షన్ హాల్ ద్వారానికి "భారతదేశం - అమెరికాతో అణు ఒప్పందం" సెమినార్ అని బ్యానర్ వేలాడుతోంది. ఇండియా రక్షణకు వేలాడదీసిన బుల్లెట్ ప్రూఫ్ తోరణంలా ఉంది అది. లోపలికి ఎంటర్ అవుతుండగానే సత్యం, రవి ఎదురొచ్చి వెల్కమ్ బ్రో అంటూ ఆహ్వానం పలికారు.

"నేనేమైనా పెళ్ళి కొడుకునా డియర్స్! ఈ ఎదుర్కోలు





epaper.navatelangana.com

ఎందుకు?" అని ప్రభాత్ అనడంతో నవ్వుతూ హాల్ లోపలికి వెళ్ళారు. అక్కడ ఇంకొంతమంది కార్యకర్తలు లేచి నిలబడి హలో ఇచ్చారు.

"లేచి నిలబడి హలో ఇవ్వడం గౌరవార్థం అని మీరు భావిస్తున్నారేమో. నేనుమాత్రం భానిసత్వమని భావిస్తున్నాను. దర్జాగ కూర్చొని కాలు మీద కాలేసుకుని కూడా విష్ చేయండి. లెట్స్ చేంజ్ బ్రదర్స్. అదే అందరికీ గౌరవం." అన్నాడు ప్రభాత్.


కొద్దిసేపట్లోనే సదస్సు ప్రారంభమైంది. సభాధ్యక్షులుగా ప్రకృతి వ్యవహరిస్తుంది. ప్రధాన వక్తగా ప్రభాత్, నాయకులు రవి, సత్యం, కాలేజీ ప్రెసిడెంట్స్ అంతా వేదిక మీదకు రావాలి అని ఆహ్వానించాడు శివ. అన్ని కాలేజీల నుంచి స్టూడెంట్స్ వచ్చారు. వారితో పాటు లెక్చరర్స్ కూడా సెమినార్ కోసమే వచ్చారు. అణు ఒప్పందం అనే అంశం దేశమంతా హాట్ టాపిక్ కదా అందుకే కావచ్చు.

అంత పెద్ద టాపిక్ ఉన్న సభకు అమ్మాయిని సభాధ్యక్షులుగా పెట్టారేంటి సరిగ్గా నడుపుతుందా! గుసగుసలాడుకుంటున్నారు కొందరు. ప్రకృతి లేచి మైక్ అందుకుంది.

"డియర్ ఫ్రెండ్స్..! ఎంతోమంది మేధావులనుకునేవారు, రాజకీయనాయకులు కూడా అర్థంకాక జుట్టు పీక్కుంటున్న సమస్య. భారత్ – అమెరికా అణు ఒప్పందంతో దేశంలో ఏమి జరుగుతుందో తెలియక గందరగోళం ముసురుకున్నది. అలాంటి పరిస్థితుల్లో విద్యార్థుల్ని చైతన్య పరిచేందుకు మన సంఘం ఈ సెమినార్ నిర్వహిస్తున్నది. దీనికి ప్రధాన వక్తగా ప్రభాత్ మాట్లాడుతారు." అప్పటికే ఈ అంశం తమకేమి రిలవెన్స్ కానట్టు భావిస్తున్న స్టూడెంట్స్ అంతా పిచ్చాపాటి ముచ్చట్లలో మునిగిపోయారు.

"కంప్యూటర్స్ ఆర్ట్స్ సైన్స్ మాథ్స్ కామర్స్ ఇవన్నీ క్లాస్ రూం సబ్జక్ట్స్ ఎలాగూ తప్పని న్యూ 'సెన్సు...'" అని పాటెత్తుకున్నాడు ప్రభాత్. అంతే హాలంతా సైలెంట్ అయిపోయింది. ఫిజిక్స్ స్టూడెంట్స్, కెమిస్ట్రీ స్టూడెంట్స్ ఎంతమంది ఉన్నారిక్కడ? సబ్జెక్ట్ ఏదైనా, మీడియం ఏదైనా మీద ఎక్కి కూర్చుని మనల్ని నడిపించేది రాజ్యం. రాజకీయం. అందుకే కాసేపు సబ్జెక్ట్ల చూపుడువేళ్ళతో రాజకీయాలను తడిమిచూద్దాం. అణు ఒప్పందం అంటే గొప్పగా ఏం లేదు ఈ పేరుతో అమెరికాకు లొంగిపోవడమే. ఒక్క మాటలో చెప్పాలంటే వాళ్ళకు తెలియకుండా మనదేశం కాలుకదపడానికి కూడా వీలులేదు. వాళ్ళు ఎవరిని చంపడానికి బయలుదేరినా ఇండియా కూడా తుపాకులేసుకొని వాళ్ళ తరపున పోవాలి. ఈ ఒప్పందం వలన మన అణుశక్తి, ఆయుధ సంపదపై అధికారం అమెరికాకే ఉంటుంది. మన విదేశాంగ విధానం వారికి లోబడే ఉంది. వాళ్ళను కాదని మనం ఏమీ చేయడం లేదనే కండక్ట్ సర్టిఫికెట్ ప్రతి సంవత్సరం అమెరికాకు అందించాలి. ఇది రాముడితో శీల

"మా ఫిజిక్స్ లెక్చరర్ ఎవరిని అంత ఈజీగా ఒప్పుకోడు. కానీ ఇందాక మిమ్మల్ని చాలా పొగుడుతూ మాట్లాడాడు. పైగా మీరు చెప్పేవి తను పేపర్‌పై ఒక స్టూడెంటులా నోట్ చేసుకున్నాడు. ఇప్పుడు మా కాలేజి స్టూడెంట్స్‌లో ఇదే పెద్దచర్చ తెలుసా.!
"అవునా! సరే కానీ తన రాసుకున్నాడు అన్నావు కదా! అది ఆయన గొప్పతనం. మనం ఆయన నుంచి అది నేర్చుకోవాలి."



పరీక్షను ఎదుర్కొనేందుకు మంటల్లో దూకిన సీత తీరుకేమీ తీసిపోనిది. అందుకే అణు ఒప్పందం మన ప్రభుత్వం నమ్మ బలుకుతున్నట్టు అమెరికాతో భాగస్వామ్యం కాదు లొంగుబాటు. మనదేశ సార్వభౌమత్వాన్ని వారికి తాకట్టుపెట్టడమే. దీంతో భవిష్యత్ భారతదేశం అమెరికా అణుప్రయోగ పెరడు అయిపోయి జీవి మనుగడే కష్టంగా మారే ప్రమాదముంది. పైగా పదిహేడు శాతం మాత్రమే జల వనరులతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాం. ఇంకా ఎనభై మూడు శాతం జల విద్యుత్ తయారీకి ఆస్కారం ఉంది. అలాంటప్పుడు మానవాళికి అత్యంత ప్రమాదకరమైన అణు విద్యుత్ అవసరం లేదు." అంటూ 123 అణు ఒప్పందం, 1954 అణు ఇంధన చట్టం, హైడ్ చట్టం, యురేనియం నిల్వలు, అవసరాలు అంటూ ఇంకా ఏవేవో లెక్కలతో అణుఒప్పంద కుట్రలను యాడికాడికి పోస్టుమార్టం చేసి విద్యార్థుల ముందుంచాడు. చప్పట్ల మధ్య సభ ముగిసింది. అణు ఒప్పందం రద్దు చేయాలి. అమెరికా దుష్ట పన్నాగం నశించాలి అని నినాదాలు ఇస్తూ విద్యార్థులు వెళ్ళిపోయారు.

ప్రకృతి సభను చాలా బాగా సమన్వయం చేసింది. సెమినార్ అవగానే స్టూడెంట్స్, లెక్చరర్స్ ప్రకృతి చుట్టూ చేరి మాట్లాడుతూ అభినందిస్తున్నారు. కొందరు అమ్మాయిలు భుజం తట్టి వెళ్తున్నారు.

ప్రకృతి తన బాక్స్ తెచ్చి ప్రభాత్‌కు తినమని ఇచ్చింది.

"మరీ నీవు తినవా ప్రకృతి?"

"పార్శిల్ తెస్తున్నారు కదా అది తింటాను ప్రభాత్"

"పరవాలేదు నేను పార్శిల్ తింటానులే."

"అయ్యో ప్రభాత్.! మీరు రోజు బయటి ఫుడ్ కదా తినేది. ఈ రోజు మా ఇంటి బోజనం తినండి. కనీసం ఇప్పుడైనా మీ హెల్త్ కాపాడిన వాళ్ళమవుతాము. తినడం కోసం బ్రతుకుతున్నామా! ఏదో బతకాలి కాబట్టి తినాలి. అనే డైలాగ్స్ కొట్టి గ్యాస్ ట్రబుల్ తెచ్చుకున్నరట. మనవాళ్ళంత మాట్లాడుకుంటుంటే విన్నాను."

"సరే మీరూ కొంచెం తినండి. షేర్ చేసుకుందాం. పార్శిల్ వచ్చేలోపు."

"వద్దూ మీరు తినండి" అంటూ ముచ్చట్లలో దించింది.

"మా ఫిజిక్స్ లెక్చరర్ ఎవరిని అంత ఈజీగా ఒప్పుకోడు. కానీ ఇందాక మిమ్మల్ని చాలా పొగుడుతూ మాట్లాడాడు. పైగా మీరు చెప్పేవి తను పేపర్‌పై ఒక స్టూడెంటులా నోట్ చేసుకున్నాడు. ఇప్పుడు మా కాలేజి స్టూడెంట్స్‌లో ఇదే పెద్దచర్చ తెలుసా.!

"అవునా! సరే కానీ తన రాసుకున్నాడు అన్నావు కదా! అది ఆయన గొప్పతనం. మనం ఆయన నుంచి అది నేర్చుకోవాలి."

ప్రభాత్ డైరీతో పాటు రెండు పుస్తకాలున్నాయి. ఒకటి దళారి పశ్చాత్తాపం, ఇంకొకటి బంగారమ్మ కథ. వాటిని చాలాసేపటి



epaper.navatelangana.com

నుంచి ప్రకృతి పట్టుకొనే ఉన్నది. ప్రభాత్ ఇవ్వమన్నా ఇవ్వడం లేదు. పోనీ పక్కన పెట్టొచ్చుకదా అంటే ఏమైనా సీక్రెట్స్ ఉన్నాయా డైరీలో. నేనేం చదవనులే అంటుంది. ఇంతలో సత్యం, రవి వచ్చారు.

ఆ మాటలు వింటుంటే విధ్వంస శకటమేదో సరాసరి గుండెల్లోకే దూసుకొచ్చినట్టు అనిపించింది ప్రభాత్‌కి. అంతలోనే ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం పైకి ట్రైన్ వచ్చింది. ఇలా వచ్చిందో లేదో! బయలుదేరుటకు సిద్ధంగా ఉందని ఓ ఎనౌన్స్మెంట్. దాన్ని కూడా భరించలేనంత బరువైన హృదయంతో వచ్చి ట్రైన్ ఎక్కి కూర్చున్నాడు.



"పార్శిల్స్ ఏవి?"

"ఏం పార్శిల్స్ ప్రభాత్" అన్నారు ఆశ్చర్యపోతూ.

"మీరెక్కడికెళ్ళారు మరీ?"

"స్టూడెంట్స్‌ను పంపించడానికి వెళ్ళాం. ఇప్పటికే లేటైంది. భోజనానికి వెళ్దాం పద బ్రదర్"

"లేదు. నేను ప్రకృతి తెచ్చిన బాక్స్ తిన్నాను."

"అవునా! ప్రకృతి బాక్స్ తిన్నావా! ఇది వండరే ప్రభాత్. బాక్స్ ఆమె ఇచ్చిందా? నువ్వే అడిగి తీసుకున్నావా?"

"తనే ఇచ్చింది రవి"

"ఇది మాత్రం చాలా విచిత్రం. తను ఎవ్వరికీ అంత తొందరగా దగ్గర కాదు. ఎవరినీ ఎక్కువగా నమ్మే రకం కాదు. ప్రోగ్రాం పూర్తవుతుందో లేదో వెళ్తా అంటుంది. అలాంటిది ఈ రోజు ఉండటం, లంచ్ బాక్స్ ఇవ్వడం అంతా కొత్తగా ఉంది. ఇంత జరిగిదంటే ఈ రోజు వర్షం వచ్చినా ఆశ్చర్య పడాల్సిన అవసరం లేదేమో!" అన్నాడు రవి.

"సరే నేను బయల్దేరుతా" అన్నాడు ప్రభాత్

"మళ్ళీ రావడం ఎప్పుడూ!" అన్నది ప్రకృతి.

"ఎప్పుడు అనేది తర్వాత. పార్శిల్ వస్తుంది అని అబద్ధం ఎందుకు చెప్పావు?"

"అది సరే కానీ నాకు ఈ బంగారమ్మ కథ, దళారిపశ్చాత్తాపం బుక్స్ కావాలి. ఇవ్వగలరా!" అన్నది ఆ ప్రశ్నను దాటవేస్తూ

"వాటిని పట్టుకుని వదలనప్పుడే అనుకున్న. ఇలాంటిదేదో ఉంటుంది అని."

"ఇస్తావా ఇవ్వవా! అది చెప్పు ఫస్ట్" అన్నది గట్టిగా. తన పై ఏదో హక్కు కలిగినదానిలా.

"ఇవ్వకుంటే లాక్కునేలా ఉన్నావు ప్రకృతి. తీసుకో. చదవాలని ఇంతబలంగా కోరుకున్నాక కాదంటానా!" అని బయలుదేరి బస్సు ఎక్కాడు.

కిటికీ వైపున కూర్చున్న తనకు బయటకు చూస్తే ఒకవైపు నుంచి భూమి వెనక్కి పోతుంది. మరో వైపునుంచి ముందుకు వస్తుంది. భూమి గుండ్రంగా తిరుగుతుందంటే ఇదే కావచ్చు. ప్రకృతి కూడా తనను అచ్చం ఇలాగే కనిపెట్టుకుని తిరిగినట్టు అనిపించింది. చీకటిని రంగరించి చిక్కని కాటుక దిద్దుకున్న చక్కని కళ్ళు ప్రకృతివి. వాటి రెప్పల చప్పుడు చెవుల్లో గిలిగింతల శబ్దమై పరవళ్ళుతొక్కుతుంది. ఆ కళ్ళలో ఏదో అంతు చిక్కని మ్యాజిక్ ప్రభాత్ ను కట్టిపడేసింది. కోటి కనుల రాశిలో సైతం ఆ కళ్ళను కనిపెట్టేంత ప్రత్యేకమైన కళ్ళు. అవి నాగార్జున సాగరమంత విశాలంగా, కృష్ణా నదీ ప్రవాహమంత అందంగా ఉన్నాయి.

వారు కలుసుకున్న ప్రతిసారి ప్రకృతి ప్రభాత్ కోసమే వచ్చినట్టు ఉంటుంది. తను వచ్చిన్నుంచి భూమి సూర్యుని చుట్టు తిరిగినట్టే ప్రకృతి ప్రభాత్ చుట్టూ తిరుగుతూ ఉంటుంది. ఏమైనా వారిద్దరున్నచోట చూపుల వసంతమే. ఆ కనుల జతలు బతుకమ్మలై పండుగ చేసుకుంటాయి. అలా వారి చూపుల సాంగత్యం ఆ ప్రాంగణమంతా మల్లెతీగలా. అల్లుకుంటుంది. విరభూసిన వారి కనుపాపలు అచ్చం గడ్డిపూలు మాట్లాడు కుంటున్నట్టే కనిపిస్తాయి. మట్టిగంధం పరిమళాన్ని 'వర్షమూ నేల' కలగలిసి పంచుకుంటున్నట్టు వాళ్ళు కనులతో ఆశయాల సువాసనలను తర్జుమా చేసుకుంటున్నారేమో! నిజానికి మొదటిసారి సెమినార్‌లో కలిసిన తర్వాత వాళ్ళు నోటితో మాట్లాడుకున్నది చాలా తక్కువే. అలా వాళ్ళు రెండేండ్లు కళ్ళనే పెదవుల్లా, చూపులనే మాటలుగా, ప్రేమలుగా మార్చుకున్నట్లనిపిస్తుంది. వారి ప్రేమ గాలిలో తేమ లాంటిదేమో! విలియంహార్వే తప్ప మరెవరూ కనుగొనలేని ప్రేమ ప్రవాహం కావచ్చు. వారెప్పుడూ తమ ప్రేమను బయటకు చెప్పు కోలేదు. తింటున్నప్పుడల్లా అన్నం పంచుకోవడంనో, నడుస్తున్నప్పుడల్లా అడుగులు పెంచుకోవడంనో, మాట్లాడుతున్నపుడల్లా అభిప్రాయాలు ఇచ్చిపుచ్చుకుంటున్నప్పుడల్లా పసిగట్టగలిగిన వారికి మాత్రమే వారి అప్రకటిత ప్రేమ అర్థమైతుంది. మూన్ పై దారి తప్పిన ఆస్ట్రోనాట్ ల్లా, జోరు వర్షంలో చిక్కుకుని సైతం తడవని పచ్చనాకుల్లా వారి ప్రేమ వ్యక్తావ్యక్త మధుర భావమో! సమ్మోహనా కావ్యమో! సామీప్య సంకటమో!

"హలో ఎవరూ!" అదే దృఢమైన కంఠధ్వని

"ఆ.. ప్రకృతీ నేనూ ప్రభాత్"

"ఓ..నువ్వా చెప్పు" పొడిపొడిగా

"విశాఖ క్యాంప్‌కు తప్పకుండా వస్తా అన్నావు. నీకోసం రైల్వే స్టేషన్‌లో వెయిట్ చేస్తున్నాం. మరి రాలేదేంటి! "

"ఊ"

"ఊ.. ఏంటీ ప్రకృతి?"

"రావడం కుదరటం లేదు ప్రభాత్. అయితే ఏంటిప్పుడు?" మాట్లాడే కాసేపైనా గలగలా మాట్లాడే తను మాటలకోసం వెతుక్కుంటుంది.

"ఏమైంది ప్రకృతి?"

"ఏం కాలేదు"

"ఏదో జరగకపోతే రాంగ్ కాల్ అటెంప్ట్ చేసినట్టు డౌటుగా మాట్లాడుతున్నావు ఎందుకు?"

"అదేంలేదు. నేనిక రాలేను. మనము కలుసుకోలేము. అన్నీ తర్వాత చెప్తాను."

ఆ మాటలు వింటుంటే విధ్వంస శకటమేదో సరాసరి గుండెల్లోకే దూసుకొచ్చినట్టు అనిపించింది ప్రభాత్‌కి. అంతలోనే ఒకటో నంబర్ ప్లాట్‌ఫాం పైకి ట్రైన్ వచ్చింది. ఇలా వచ్చిందో లేదో! బయలుదేరుటకు సిద్ధంగా ఉందని ఓ ఎనౌన్స్మెంట్. దాన్ని కూడా భరించలేనంత బరువైన హృదయంతో వచ్చి ట్రైన్ ఎక్కి

కూర్చున్నాడు.

"ప్రభాత్ కాయిన్ బాక్స్ ఫోన్‌కు నీకు ఏమైనా గొడవా ఏంటి!" అన్నాడు మహేష్

"ఎందుకు అలా అడిగావు" అన్నాడు ప్రభాత్

"అక్కడి నుంచి వచ్చాక పత్రహరితం కోల్పోయిన ఆకులా ఉంది నీ ఫేస్"

"అదేం లేదు మహేష్"

"నీ మనసులో భావాలకు నీ ముఖమే ప్రతినిధి. నువ్వు చెప్పకున్నా నీ కళ్ళు చెప్తున్నాయి ప్రభాత్"

"కళ్ళతో చెప్పే ఇంతవరకు వచ్చిందన్నా. ఇంక నువ్వు కూడా కళ్ళే అంటే ఎలా!"

"ఒకటి చెప్పనా ప్రభాత్! నీవు కులం లేదని భావించినా నీ పుట్టుక బి.సి కులంలో సంభవించింది. ప్రకృతి రెడ్డి కులంలో పుట్టింది. మీ కులాలమధ్య చాలా పెద్ద అంతరం ఉంది. నీతో చివరివరకూ నడుస్తుందని ఎలా అనుకున్నావు?" అని మాట్లాడుతుండగానే ప్రభాత్ అడ్డుకున్నాడు.

"ప్రకృతికి క్యాస్ట్ ఫీలింగ్ లేదన్నా"

"తనకి ఉన్నా లేకున్నా ప్రేమకు అడ్డురాని కులం పెళ్ళి దగ్గరకొచ్చేసరికి పెద్ద అడ్డుగోడైతుంది. తన కుటుంబం, తను పెరిగిన వాతావరణం, తన లైఫ్ స్టైల్, అంతకుమించి మన చుట్టూ ఉన్న ఈ ఫ్యూడల్ కల్చర్ తనని కట్టిపడేస్తాయి. తన తెగింపును ఒక్కదెబ్బకు చంపేస్తాయి"

" లేదన్నా తను దృఢమైన విశ్వాసం కలది."

"నువ్వేమైనా 2025 సంవత్సరంలో ఉన్నా ననుకుంటున్నావా? ఇది 2005 తమ్మి. మీరిద్దరూ లవ్ చేసుకుంటున్నారని నాకు ఎప్పుడో అర్ధమైంది. ఎందుకైనా మంచిదీ, పరిస్థితి తెలుసుకుందామని నేను వాళ్ళింటికి కూడా వెళ్ళొచ్చాను. అన్నీ పరిశీలించి, ఆలోచించి చెప్తున్న మనల్ని నిరాకరించే విషయాలకు మనం దూరంగా ఉండటం మంచిది."

"అంటే ఈ కాలంలో కులాంతర వివాహాలే జరగడం లేదా అన్నా?"

"జరుగుతున్నాయి. వాటికి ఒక బలమైన తెగింపు కావాలి. లేదా అంతకుమించిన బలమైన ఆకర్షణ అయినా కావాలి. అసలే మనది ఓ బ్లాక్ అండ్ వైట్ లైఫ్. పైగా మన కులం బలహీనమైనది. ఒకవేళ తను తెగించి వచ్చినా నువ్వు ఎలా సాధుతావు? డబ్బులు, ఉద్యోగాలు, ఆస్తిపాస్తులు, ఇవన్ని కాలిక్యులేట్ చేసుకుంటారు. ప్రేమలో కనిపించని ఎన్నో విషయాలు పెళ్ళి అనేసరికి ముందుకొస్తాయి. అసలు ప్రేమంటేనే ఓ ఆకర్షణ కదా! ఏ విధంగా చూసినా మనవి పెద్దగా ఆకర్షించగలిగే జీవితాలూ కావూ"

అని ఇంకా ఏవేవో మాట్లాడుతుండగా వాటిపై ప్రభాత్ కౌంటర్ చర్చ చేస్తున్నాడు. బొగ్గుతో నడిచే రైలింజన్‌లా ప్రభాత్ కుతకుత ఉడుకుతున్నాడు లోపల. దాని తాలూకు పొగలు కళ్ళలో స్పష్టంగా కలుస్తున్నాయి. ట్రైన్ వాడపల్లి బ్రిడ్జీ, ప్రకాశం బ్యారేజీ, అతిపెద్ద రాజమండ్రి బ్రిడ్జీ దాటి పరుగులెత్తుతూ తూరుపు నవ్వుతుండగా విశాఖపట్నం చేరుకుంది. ఎర్రెర్రని భూమిలో నల్లమద్ది మానులా ఆంధ్రా విశ్వకళా పరిషత్ స్వాగతం పలికింది.

"ఇంటిలోన టీ.వి విషం చిమ్ముతున్నది
బహుళజాతి సంస్థలకు పనిముట్టుగ మారింది"

అంటూ ఓ నల్లటి బుడ్డోడు ముద్దుగా తయారై వేదికపై పాట పాడుతున్నాడు. అలా ఆట పాటలు, ఐడియాలజీ చర్చల మధ్య విశాఖ క్యాంప్ సాగింది. ఒట్టి శ్రీరంగం శ్రీనివాసరావు అనే మనిషిని మహాకవి శ్రీశ్రీగా మలచిన ఆంధ్రా యూనివర్సిటీ పొత్తిళ్ళలో పదిరోజులు గడిచిపోయాయి. తిరిగి రావడానికి అందరూ ర్యాలీగా బయలుదేరారు.



నిన్ను ఎంత పిచ్చిగా ప్రేమించానో! మరణం అంచుల్లో నిలబడిన చివరి ఘడియల్లో మర్చిపోలేనంత, ప్రాణం పోతున్న మైకంలో కూడా కలవరించేంత ఎక్కువగా ప్రేమించాను. నీ స్పీడ్, నీ నడక, నీదైన దూకుడు, నీ తిరుగుబాటు స్వభావం చూసి. అన్నింటికి మించి నీ కళ్ళు, అవి మాట్లాడే విషయాలు నాకు చాలా ఇష్టం. నువ్వు నడుస్తున్నపుడు నీతో పరుగెత్తుతూ నడవడంలో ఓ ఆనందం ఉంటుంది. సముద్ర కెరటంతో పోటీపడుతున్నట్టు అనిపిస్తుంటది. అది ఇంకా ఇష్టం.

"సిరిగల్లా భారతదేశం తమ్ముడా తాకట్టు పెట్టబడ్డది తమ్ముడా/ గుంతకల్లు స్పిన్నింగ్ మిల్లు, రామగుండం ఎన్టీపీసి, ఆల్విన్ ఆజంజాహి మిల్లులను మూసేసిండ్రు/ ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కును తమ్ముడా/ తెగనమ్ముకుంటున్నర్రా తమ్ముడా" పాట పాడుకుంటూ రైల్వే స్టేషన్ చేరుకున్నారు. "హలో కాస్తా ఆపేస్తారా! ఎక్కడ ఎప్పుడమ్ముకుంతున్నారేటీ విశాఖ ఉక్కును? అలగెలా పాడుతారేటి? అసలు స్టూడెంట్స్ ఎలగుండాలి! స్టూడెంట్స్ స్టూడెంట్స్ లాగ ఉండాలి. ఇలా విప్లవకారుల్లా పాడుకుంతుంటే ఇదిగో ఇలానే ఉత్తి ఆవేదనే మిగలగలదు మరీ." అంటూ రైల్వే స్టేషన్‌లో టక్ చేసుకుని ఆఫీసర్ లాగ ఉన్నతను ఆవేశపడి మాట్లాడు తున్నాడు. భూకంపం, తుఫాను లాంటి ప్రకృతి విపత్తులు వచ్చే ముందు ప్రకృతిలో జీవులకు ఎలా తెలుస్తుంది! అలాగే ప్రజల సంపదను పాలకులు పెట్టుబడిదారులకు కట్టబెట్టే విధానాలు తీసుకుంటే కమ్యూనిస్టులకు అలాగే తెలుస్తుంది. అని తనకి సమాధానం చెప్పడానికి మహేష్ గట్టిగానే ఎత్తు కున్నాడు. ఇంతలోనే ట్రైన్ వచ్చింది. ఇదిగో భవిష్యత్‌లో ఈ ట్రైన్‌ను కూడా అమ్మేస్తారు గుర్తుంచుకోండి. అని ఆ సార్‌ను హెచ్చరిస్తూ ట్రైన్ ఎక్కి బయలుదేరారు.

ప్రభాత్ విశాఖ నుంచి



epaper.navatelangana.com

తిరిగొచ్చేసరికి ఇంటికి చేరుకుందో లెటర్. దాని మీది అక్షరాలు చూడగానే ఎక్కడినుంచి వచ్చిందో అర్థం అయిపోయింది. ఓపెన్ చేశాడు.

**డియర్ ప్రభాత్.!**

ఆ రోజు నీ ఫోన్ కాల్ వస్తే బాగుండు అనే బలమైన కోరికతో ఫోన్ దగ్గరే కూర్చున్నాను. ఎలాగో నువ్వు ఫోన్ చేశావు. అప్పుడు నేనేమీ మాట్లాడే పరిస్థితుల్లో లేను. కానీ చివరిగా ఒకసారి నీ వాయిస్ వినడం కోసం ఎదురుచూశాను. మనం ఒకరినొకరం ఎంతగా ఇష్టపడ్డామో! కాదు. నేను నిన్ను ఎంతగా ఇష్టపడ్డానో! ఆ ఇష్టాన్ని మనసు పొరలువిప్పి కళ్ళతో ఎన్ని సార్లు వివరించే ప్రయత్నం చేశానో! అవి ఇంకా నా కళ్ళ ముందు కదిలాడుతూనే ఉన్నాయి. నా ప్రేమను ఎన్నెన్నిసార్లు నీకు వ్యక్తపరిచే ప్రయత్నం చేశానో! అది నీకు అర్థమైందో లేదో! ఒక్కోసారి నువ్వు నన్ను దృఢంగా ప్రేమిస్తున్నట్టు అనిపించేది. ఇంకోసారి అది ప్రేమో, కామ్రేడ్ షిప్ అర్థం కాక సతమతమయ్యేదాన్ని. నువ్వు కూడా నిజంగా నన్ను ప్రేమించావు కదా! ఆ రోజు కాల్ చేసింది నాకోసమా! నీ విశాఖ క్యాంప్ కోసమా!

నిన్ను ఎంత పిచ్చిగా ప్రేమించానో! మరణం అంచుల్లో నిలబడిన చివరి ఘడియల్లో మర్చిపోలేనంత, ప్రాణం పోతున్న మైకంలో కూడా కలవరించేంత ఎక్కువగా ప్రేమించాను. నీ స్పీడ్, నీ నడక, నీదైన దూకుడు, నీ తిరుగుబాటు స్వభావం చూసి. అన్నింటికి మించి నీ కళ్ళు, అవి మాట్లాడే విషయాలు నాకు చాలా ఇష్టం. నువ్వు నడుస్తున్నప్పుడు నీతో పరుగెత్తుతూ నడవడంలో ఓ ఆనందం ఉంటుంది. సముద్ర కెరటంతో పోటీపడుతున్నట్టు అనిపిస్తుంటది. అది ఇంకా ఇష్టం. నువ్వు పోలీసులతో తలపడే తీరు ఒక హీరోలా ఉంటుంది. అందుకేనేమో మన మీటింగ్స్‌లో ఇచ్చే ప్రతి క్రెడెన్షియల్ ఫాంలో నచ్చిన నాయకుడు, ఇష్టమైన హీరో అనే కాలమ్‌లో ప్రభాత్ అనే రాసేంతగా ప్రేమించాను.

ఇక్కడ కొంత మంది లెక్కించుకుంటున్నట్టు నా ప్రేమ కుల గోత్రాలలో, ఆస్తిపాస్తులో చూసుకుని పుట్టింది కాదు. నిన్ను మాత్రమే చూసి పుట్టింది. కులం గురించి ఎవరైనా మాట్లాడినా నాకు చిరాకొచ్చేది. వారి మాటల్ని పట్టించు కోపోయేదాన్ని. అలాంటి నాకు కుల ప్రమాదం ఏంటో ఎదురయ్యాకనే తెలిసొచ్చింది. కులం అనే విషంతో ఎంతటి ప్రేమనైనా బ్లాక్ మెయిల్ చేయగలరు. కుల బంధు సమేత మృత జన గణ మన పాడగలరు. నిన్ను నన్నూ సజీవ సమాధి చేయడానికి కూడా వెనుకాడరని తేలిపోయింది. నీకు నీ ప్రేమ బ్రతకడం ముఖ్యమా? ప్రేమికుడు బ్రతకడం ముఖ్యమా? అనే ప్రశ్న నా పై పిడుగులా పడడంతో నా పసి ప్రేమ ప్రేమికుడే బ్రతకాలని కోరుకుంది! ఈ ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన రోగం క్యాస్ట్ కాన్సరే అని అర్థమైంది. అలా మనం విశాఖపట్నం వెళ్ళాల్సిన రెండు రోజుల ముందే నేను ఇంకొకరిని చేసుకోవాలని నిర్ణయం చేసి ఒప్పించనైనది. కాబట్టి మనసులోపలి విషయం తెలపని బాధ నాకు మిగలొద్దని నీకు రాస్తున్న ప్రేమ వాంగ్మూలం ఇది.

**ఇట్లు**
**కులరహిత లోకాన్ని కలగనే**
**కంటి స్పర్శతో.. ప్రకృతి.**



## తనహాయి....

**గులాం అలీ గొంతు**
**ఒంటరితనపు నిర్వచనం ఇస్తుంటే...**
**"సన్నాటా"...గుండెను కోసుకుంటూ పోతుంది.**
**కొమ్మ ఒకటి ఆకులతో ఊసులేకుండా ....**
**నిశ్శబ్దంగా గాలిని నెమరువేసుకుంటూ ఉంది.**
**దూరంగా పిట్ట ఒకటి...**
**తన గుండెచప్పుడుకు**
**గుబులు పడుతూ....**
**కదలకుంది.**
**చల్లని మేఘం...**
**ఒంటరిగా...**
**నీరెండను తాకకుండానే తేలిపోతూ ఉంది.**
**ఇప్పుడు...**
**ఆ నది కూడా..**
**కదలికలు నిషేధించి,**
**నిశ్శబ్దాన్ని ప్రకటించి, నిలబడింది.**
**ఉదయం...**
**జొన్నకంకె**
**పాలు నింపుకోవడం ఆపి,**
**గడ్డకట్టుకున్న బిందువువైపే చూస్తూ ఉంది...**
**లంగరులేని పడవ నదిపై తేలుతూ ఉంది...**
**అప్పుడప్పుడూ.... ఇలా "తనహాయి"...**
**దిగులు తెరలుగా కమ్ముతూ ఉంటుంది...**
**శూన్యంలో ఒంటరి నక్షత్రపు కాంతిలా...**

**- సీహెచ్. ఉషారాణి, 9441228142**



epaper.navatelangana.com

కవర్ స్టోరీ

ఆకాశాన్ని గుప్పిటలో
బంధించలేము
సముద్రాన్ని పుక్కిట పట్టలేము
గాలిని దోసిట దాచలేము
నేలను చాపలా చుట్టలేము
అగ్నిని అరచేత ధరించలేము
లత గాన మాధుర్యాన్ని
ఎన్ని లక్షల హృదయ
స్పందనలతోనూ
కొలవలేము
ఒక సూర్యుడు
ఒక చంద్రుడు
ఒక లత

ఇదంతా నేను ఏది పాడినా వింటున్న ప్రజల అభిమానమే, ఆశీర్వాదమే. వారే లేకుంటే నేనెక్కడ? ఐయామ్ నథింగ్" అని వినమ్రంగా చెప్పే లత జీవిత సారాంశం ఒక వ్యక్తిత్వ వికాస పాఠం. **1929** సెప్టెంబర్ **28**న మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో పుట్టిన ఆమె స్వరం **2022** ఫిబ్రవరి **5**న ముంబైలో మూగవోయింది పుట్టుక, మరణం మాత్రమే ఆమెది. జనన మరణాల మధ్య ఉన్న మధ్య చరిత్ర అంతా దేశానిది.

# సప్త స్వర సుందరి
# స్వర్ణ రాగ మంజరి



- వంశీకృష్ణ, 9573427422



ఎప్పుడో ముప్పై ఏండ్ల క్రితం లతా మంగేష్కర్ స్వర సముద్రంలో తలా మునకలుగా మునిగి తూలుతున్నప్పుడు రాసుకున్న ఆ నాలుగుమాటలు గాన వసంతం శాశ్వతంగా శిశిరాన్ని భువికి ప్రసాదించి దివికి వెళ్లిపోయిందన్న వార్త తెలిసాక అనివార్యంగా గుర్తొచ్చాయి. అప్రయత్నంగా దేహాన్నంతా ఒక కన్నీటి చుక్కను చేసి కను కోలాకుల నుంచి జార్చడం తప్ప ఏ అభిమాని అయినా ఆమెకు ఇవ్వగల నివాళి ఏముంటుంది? ఒక వ్యక్త గాన మాధుర్యాన్ని అలవోకగా శ్రోతల హృదయాలలోకి ఒంపగల అనితర సాధ్యమైన ఆల్కెమీ ఏదో ఆమెకు తెలుస . స్వర మంత్ర కవాటాలు తెరచి ప్రతి శ్రోతనూ ఆహ్వానించి ఆమె ఎనభయి ఏండ్లుగా చేసిన ఒక జుగల్బందీ ఆగిపోయిం దంటే చెమ్మగిల్లని నయనం ఉంటుందా ?



epaper.navatelangana.com

**మరాఠీ గొంతులో ఉర్దూ, ఉర్దూలా ఎలా వినిపిస్తుంది అన్న దిలీప్ కుమార్ సందేహానికి జవాబుగా అనిల్ బిస్వాస్ అసిస్టెంట్ షఫీ దగ్గర ఉర్దూ నేర్చుకుంది. దిల్ మేరా తోడా, ముఝే కహీ కా నా చోరా పాటతో లతకు మొదటి హిట్ ఇచ్చారు హైదర్. 2013లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన ప్రతిభపై తన కంటే ఎక్కువ నమ్మకాన్ని ఉంచిన వ్యక్తి హైదర్ అని ఆమె కృతజ్ఞతగా స్మరించుకుంది**

లతగా అశేష జనావళి హృదయాలలో ఉన్నత స్థానాన్ని అధిరోహించిన ఆమె హేమగా పుట్టింది. ఇంటిపేరు హర్డీకర్. హర్డీకర్ అంటే పూజలుచేసే అర్చకుడు అని అర్థం. అసలు వాళ్ళ స్వస్థలం గోవా లోని మంగేషి. ఆమె పుట్టేనాటికే తండ్రి దీనానాథ్ బాగా పేరున్న నటుడు. ఆయన వేసే నాటకాలలో భావ బంధన్ బాగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకున్న నాటకం. అందులో ఒక పాత్ర పేరు లతికా. ఆ లతికను కాస్తా లత చేసి పూర్వీకుల

**"గతంలో పాట పరిమితులలో ఉండేది. ఇప్పుడు లతా వచ్చింది. ఏ స్కేల్‌లో అయినా, ఏ రేంజ్‌లో అయినా చేయవచ్చు. లతా సంగీత దర్శకులను లిబరేట్ చేసింది. గీతంలో భావం, భావంలో గీతం లతా వల్ల వాళ్ళకి సాధ్యం అయింది" అని ఆమె గానంలో ఉన్న రహస్యాన్ని తెలుగులో మన్ చాహే గీత్ రాసిన మహమ్మద్ ఖదీర్ బాబు విప్పి చెప్పాడు**



స్వస్థలమైన మంగేషిని కలిపి హేమను లతా మంగేష్కర్ చేసాడు దీనా నాథ్. తల్లి గుజరాతీ, తండ్రి మరాఠీ. ఆమె హిందీ సంగీత సామ్రాజ యాన్ని ప్రపంచాన్ని అప్రతి హతంగా పాలించింది.

"ఈ సుదీర్ఘ ప్రయా ణం అంతా నాకు గుర్తుంది. ఆ నటి చిన్నారి లత నాలో ఇంకా అలాగే వుంది. ఆమె ఎక్కడికీ పోలేదు కొంతమంది నన్ను సరస్వతిగా భావిస్తారు. ఆ తల్లి ఆశీస్సులు నాకు వున్నాయి అంటారు. ఇంకా ఏవేవో చెప్తారు. కానీ ఇదంతా నేను ఏది పాడినా వింటున్న ప్రజల అభిమానమే, ఆశీర్వాదమే. వారే లేకుంటే నేనెక్కడ? ఐయామ్ నథింగ్" అని వినమ్రంగా చెప్పే లత జీవిత సారాంశం ఒక వ్యక్తిత్వ వికాస పాఠం. 1929 సెప్టెంబర్ 28న మధ్యప్రదేశ్ లోని ఇండోర్‌లో పుట్టిన ఆమె స్వరం 2022 ఫిబ్రవరి 5న ముంబైలో మూగవోయింది



పుట్టుక, మరణం మాత్రమే ఆమెది. జనన మరణాల మధ్య ఉన్న మధ్య చరిత్ర అంతా దేశానిది.

లత పదమూడేండ్ల వయసులో 1942లో తండ్రి దీనానాథ్ మంగేష్కర్ హఠాత్తుగా మరణించడంతో కుటుంబ్ర బభారం అంతా ఆమె మీదే పడింది. ఆ భాధ్యతను ఇష్ట పూర్తిగా స్వీకరించిన ఆమె తండ్రి మరణించిన సంవత్స రమే మాస్టర్ వినాయక్ తన మంగళ గౌరీ అనే మరాఠీ చిత్రంలో కథానా యకురాలి చెల్లెలు పాత్రకు ఆమెను ఎంపిక చేసాడు. అందులో ఆమె రెండు పాటలు కూడా పాడింది. ఆ తరువాత మరికొన్ని చిత్రాలలో చిన్న చిన్న పాత్రలలో నటించింది కానీ ఆమె ధ్యాస అంతా పాట మీదే ఉండేది. తండ్రి చనిపోతూ నువ్వు దేశం గర్వించే గొప్ప నాయకురాలివి అవుతావు అని చెప్పిన మాట ఆమె హృద యంలో నాటుకు పోయింది. ఆమెకు గావన్. మాస్టర్

**గులాం హైదర్ దృష్టి లత మీద పడింది. ఆమె గాత్రం, పట్ల ఆయనకు గొప్ప నమ్మకం. లత గొంతు పీలగా వుంది. సినిమాకు ఆమె పనికి రాదు అని కొంత మంది సంగీత దర్శకులు అంటే "ఏదో ఒక రోజు నిర్మాతలు, దర్శకులు ఆమె ఇంటి ముందు క్యూ కడతారు. తమ చిత్రంలో పాడమని పాదాలు పట్టుకుని బతిమాలతారు. చూస్తూ వుండండి" అని జోస్యం చెప్పారు. తండ్రి ఆశీర్వాదం, గులాం హైదర్ నమ్మకం వృథాగా పోలేదు.**



epaper.navatelangana.com

వినాయక్ 1948లో దేహ యాత్ర ముగించడంతో ఆమె 1948లోనే అవకాశాలు వెతు క్కుంటూ ముంబై చేరుకుంది. నూర్జహాన్, సురయా అప్పటికే ప్రసిద్ధ గాయనులుగా ఒక వెలుగు వెలుగు తున్నారు. వాళ్ళని చిత్ర సీమకు పరిచయం చేసిన గులాం హైదర్ దృష్టి లత మీద పడింది. ఆమె గాత్రం, పట్ల ఆయనకు గొప్ప నమ్మకం. లత గొంతు పీలగా వుంది. సినిమాకు ఆమె పనికి రాదు అని కొంత మంది సంగీత దర్శకులు అంటే "ఏదో ఒక రోజు నిర్మాతలు, దర్శకులు ఆమె ఇంటి ముందు క్యూ కడతారు. తమ చిత్రంలో పాడమని పాదాలు పట్టుకుని బతిమాలతారు. చూస్తూ వుండండి" అని జోస్యం చెప్పారు. తండ్రి ఆశీర్వాదం, గులాం హైదర్ నమ్మకం వృధాగా పోలేదు.

మరాఠీ గొంతులో ఉర్దూ, ఉర్దూలా ఎలా వినిపిస్తుంది అన్న దిలీప్ కుమార్ సందేహానికి జవాబుగా అనిల్ బిస్వాస్ అసిస్టెంట్ షఫీ దగ్గర ఉర్దూ నేర్చుకుంది. దిల్ మేరా తోడా, ముఝే కహీ కా నా చోరా పాటతో లతకు మొదటి హిట్ ఇచ్చారు హైదర్. 2013లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తన ప్రతిభపై తన కంటే ఎక్కువ నమ్మకాన్ని ఉంచిన వ్యక్తి హైదర్ అని ఆమె కృతజ్ఞతగా స్మరించుకుంది

దేశ విభజన నేపథ్యంలో నూర్జహా పాకిస్థాన్ వెళ్లి పోయారు. సురయా వ్యక్తిగత ఇబ్బందులలో పడిపోయింది. షంషాద్ బేగం పారితోషికం ఎక్కువ కావడంతో నిర్మాతల దృష్టి అనివార్యంగా లత మీద పడింది. ఖేమచంద్ ప్రకాష్ మహల్ సినిమాలో "ఆయేగా ఆనేవాలా ఆయేగా" అనే పాటను లతతో పాడించారు. ఆ పాటకు ఆమె ఎన్ని టేకులు తీసుకుందో చెప్పలేము. కానీ సినిమా విడుదల అయిన తరువాత ఆ పాటలో లత గాత్రము, మధుబాల నటన ఒక మ్యాజిక్ చేసి ఒక చరిత్రనే సృష్టించాయి. మహల్ విడుదల అయిన సంవత్సరమే అందాజ్, బర్సాత్ కూడా రిలీజ్ అయి లత మార్క్ గానానికి తలుపులు తెరిచాయి. అన్ని వైపులా నుంచీ పాట ఆమెను ఆహ్వానించింది.

గొప్ప గొప్ప సంగీత దర్శకులకు లత ప్రిఫరెన్షియల్ షేర్ అయింది. సి రామ చంద్ర ఆమెతో "ధీరే సి ఆజారే" అని హృదయ మనోహరంగా పాడించాడు. హేమంత్ కుమార్" మన్ డోలే మేరా తన్ డోలే" అని నాగినిలో పాడించాడు. సలీల్ చౌదరి, ఖయ్యాం, రవి, సజ్జద్ హుస్సేన్, రోషన్, కళ్యాణ్ జీ-ఆనంద్ జీ, వసంత్ దేశాయ్, సుధీర్ ఫడ్కే, హన్స్ రాజ్ భేల్, మదన్ మోహన్ ఆమెతో పాడించని సంగీత దర్శకుడు లేడు. ఒక్క ఓ పి నయ్యర్ తప్ప. "లతా గొంతు కీచుగా, పీలగా ఉంటుంది. నాకు గీతా దత్ లాగా, షంషాద్ లాగా ఉల్లాసవంతంగా వుండే గొంతు కావాలి" ఐ ఆయనే ఒక చోట చెప్పాడు. ఆ తరువాత 1952లో వచ్చిన ఆస్మాన్‌లో కథానాయకకు కాక మరొక సహనటికి లతతో పండించాలని నయ్యర్ ప్రతిపాదిస్తే లత తిరస్కరించింది. ఓ పి నయ్యర్‌కి కోపం వచ్చి లతతో ఒక్క పాత కూడా పాడించలేదు ఆమెకు తెలియ కుండానే ఆమె ఒక సంగీత సామ్రాజ్యాన్ని సృష్టించింది. ఆ సామ్రాజ్యంలో ఆమె మహారాణి. ఆమె మాటే శాసనం

"గతంలో పాట పరిమితులలో ఉండేది. ఇప్పుడు లతా వచ్చింది. ఏ స్కేల్‌లో అయినా, ఏ రేంజ్‌లో అయినా



రఫీ, లతా, ఇతర గాయకులు




నాన్నతో...



epaper.navatelangana.com

**1964లో తెలుగులో విజయవంతం అయిన ఎన్టీఆర్, సావిత్రిల "నాదీ ఆడ జన్మే" సినిమాను హిందీలో" మై భీ లడ్కీ హు" పేరుతో హిందీలో తీశారు. ఆ సినిమాలో విజయవంతం అయిన "చిన్నారి పొన్నారి పువ్వూ, నిను చూసి నను చూసి నవ్వు "అన్న పాటను లతతో పాటు దక్షిణాది ప్రముఖ గాయకుడు పి.బి శ్రీనివాస్‌తో పాడించాలని సంగీత దర్శకుడు, నిర్మాత అనుకున్నారట. దానిని ఆమె వ్యతిరేకించింది. "ఒక మద్రాసీ గొంతులో హిందీ ఎలా పలుకుతుంది? అతడితో నేను పాడటమా?" అని అగ్గి మీద గుగ్గిలం అయిందట.**



చేయవచ్చు. లతా సంగీత దర్శకులను లిబరేట్ చేసింది. గీతంలో భావం, భావంలో గీతం లతా వల్ల వాళ్ళకి సాధ్యం అయింది" అని ఆమె గానంలో ఉన్న రహస్యాన్ని తెలుగులో మన్ చాహే గీత్ రాసిన మహమ్మద్ ఖదీర్ బాబు విప్పి చెప్పాడు

ఆమె జీవితం ఒక వ్యక్తిత్వ పాఠం అని ఎందుకు అన్నాను అంటే ఆమె సంగీత ప్రపంచంలో తన పాద ముద్రలు మిగల్చడానికి చాలా కష్టపడింది. అందులో కొన్ని కుట్రలు, కొన్ని నియంతృత్వ పోకడలు ఉంటే ఉండవచ్చు. కానీ యుద్ధమ్ లోనూ, ప్రేమ లోనూ అన్నీ ఫెయిర్ అనే భావించాలి. కొన్ని, కొన్ని సార్లు నిర్మాతలు, దర్శకులతో యుద్ధం చేసి మరీ తనకోసం పాటలు పెట్టించుకునేది. ఒక అద్భుతమైన సోలో ఒక రఫీ యో, కిశోర్ కుమారో పాడితే అదే సోలో తనకూ కావాలని ఆమె పట్టు పట్టేది. "దిల్ జో నా కహే", " రిమ్ జిమ్ గిరే సావన్ " ఆమె అలా పట్టు పట్టి పాడిన సోలో గీతాలే. రాహుల్ దేవ్ బర్మన్ అనిల్ కపూర్, మనీషా స్టారర్ 1942 ఏ లవ్ స్టోరీలో అన్ని పాటలు కవితా కృష్ణమూర్తితో పాడించారు. ఆ సినిమా విడుదల కాకుండానే ఆర్ డి చనిపోతే ఆ తరువాత నిర్మాత కవితా కృష్ణ మూర్తి సారీ చెప్పి కుచ్ న కహో పాటను మళ్ళీ లతతో పాడించారు



అమ్మతో...

తన గాత్రాన్ని క్షణం క్షణమ్ మెరుగు పెట్టుకుంటూనే ఆమె చిత్ర సీమలోని ఇతర అంశాలపై దృష్టి సారించింది. ఆ రోజులలో గ్రామఫోన్ రికార్డులపై నేపధ్య గాయకుల పేర్లు వేసేవాళ్ళు కాదు. పాడింది అంటూ ఆ చిత్రంలో నటించిన నటుల, నటీమణుల పేర్లు వేసే వాళ్ళు. పైగా పాట పాడినందుకు ఇచ్చే రెమ్యూనరేషన్ తప్ప రాయల్టీ వచ్చేది కాదు. ఈ రెండు అంశాల మీదా దృష్టి పెట్టిన ఆమె ఒక పెద్ద ఉద్యమమే చేసింది. ఆ ఉద్యమంలో కలసి రానందుకు


ఆమె మహమ్మద్ రఫీతో మూడేండ్ల పాటు పాట కాదు కదా మాట కూడా మాట్లాడలేదు. డబ్బు కోసం ఏ పాట పడితే ఆ పాట పాడలేదు. పాట తనలో భాగం అనుకున్నది కనుక తన పాట కూడా తనంత స్వచ్ఛంగా, శుభ్రంగా ఉండాలి అనుకుంది. రాజ్ కపూర్ మొహమాట పెట్టి, బలవంతం చేసి " మై క్యా కరూ రామ్ ముఝే బుడ్డా మిల్ గయా పాడిస్తే ఆ పాట పాడినందుకు తనను తాను జీవితాంతం క్షమించుకోలేదు. రాజ్‌కపూర్‌ను క్షమించలేదు



1964లో తెలుగులో విజయవంతం అయిన ఎన్టీఆర్, సావిత్రిల "నాదీ ఆడ జన్మే" సినిమాను హిందీలో " మై భీ లడ్కీ హు" పేరుతో హిందీలో తీశారు. ఆ సినిమాలో విజయవంతం అయిన "చిన్నారి పొన్నారి పువ్వూ, నిను చూసి నను చూసి నవ్వు "అన్న పాటను లతతో పాటు దక్షిణాది ప్రముఖ గాయకుడు పి.బి శ్రీనివాస్‌తో పాడించాలని సంగీత దర్శకుడు,



epaper.navatelangana.com



సి. రామచంద్ర మొదట్లో లతను ఇష్టపడ్డాడు అని ఒక రూమర్ ఉంది అదెంత నిజమో తెలియదు. అలాగే ఆమె అప్పట్లో ప్రముఖ క్రికెటర్ రాజ్ సింగ్ దుంగార్పూర్‌ని ఇష్టపడిందనీ ఆ ఇష్టం కాస్తా పెళ్లి దాకా వచ్చేసరికి రాజ్ సింగ్ దుంగార్పూర్ ఇంట్లో "ఒక పాటలు పాడే స్త్రీ"ని కోడలుగా తెచ్చుకోవడానికి ఇష్టపడలేదని పైగా ఆమెను అడ్డు తొలగించుకోవడానికి స్లో పాయిజనింగ్ చేయించారని కూడా చాలా వదంతులు వున్నాయి. కానీ వాటిలో నిజా నిజాలు తెలియదు. కాక పోతే లతా, రాజ్ సింగ్ దుంగార్పూర్ ఇద్దరూ జీవితాంతం అవివాహితులుగానే మిగిలి పోవడం ఆ వదంతులలో నిజం ఉన్నదేమో అన్న అనుమానం కలిగించే వాస్తవం.

నిర్మాత అనుకున్నారట. దానిని ఆమె వ్యతిరేకించింది. "ఒక మద్రాసీ గొంతులో హిందీ ఎలా పలుకుతుంది? అతడితో నేను పాడటమా?" అని అగ్గి మీద గుగ్గిలం అయిందట. ఆ సినిమాలో ధర్మేంద్ర హీరో. న్యాయంగా అయితే ధర్మేంద్రకి రఫీ పాడాలి. కానీ రఫీకి, లతా కి మాటల్లేవు" ఏం చేయమంటారు మేడం. మీరు రఫీ కలసి పాడటం లేదు కదా అని సంగీత దర్శకుడు నసిగితే, " రఫీ లేకపోతే ముఖేష్ లేరా? మన్నాడే లేరా"? అని ఆమె ప్రశ్నించిందట. ఒకప్పుడు దిలీప్ కుమార్ మరాఠీ గొంతులో ఉర్దూ ఎలా పలుకుతుంది అని తనను అన్న మాట ఆమె మర్చి పోయి ఉంటుంది. అయిష్టంగానే ఆమె పి.బి శ్రీనివాస్‌తో పాడటానికి ఒప్పుకుంది. ఆ పాట " చందా సి హోగా ప్యారా" . పాట పాడిన తరువాత లత కి పి.బి సత్తా ఏమిటో తెలిసింది. ఆ తరువాత ఆమె పి.బిని ప్రమోట్ చేయడానికి ప్రయత్నం చేసింది కానీ అవేవీ ఫలించినట్టు లేదు. పి.బి శ్రీనివాస్‌కు లతా అంటే చాలా ఇష్టం. అందుకే తన కూతురుకి స్వర లత అని పేరు పెట్టుకున్నాడు. లతా సిల్వర్ జూబ్లీ జరిగినప్పుడు

"సప్త స్వర సుందరి" శీర్షికతో ఒక ప్రశంసా గీతం రాసి రికార్డ్ చేసి ఆమె పంపించాడట. ఇదంతా ప్రముఖ కాలమిస్ట్ ఎంబీఎస్ హాసం పత్రికలోనో. మరెక్కడో రాస్తే చదివాను నేను. దక్షిణాది గాయకులు ఎవరూ ఉత్తరాదిన నిల దొక్కుకోలేదు. తదనంతర కాలంలో ఒక్క ఎస్.పి. బాలసుబ్రహమణ్యం తప్ప. బాలు నిలదొక్కుకోవడంలో కూడా బాలూ ప్రతిభ కంటే బాలూలో వున్న ఎక్కడ ధూపం అక్కడ వేసే లౌక్యమే ఎక్కువ పనిచేసింది అనుకుంటాను

సి. రామచంద్ర మొదట్లో లతను ఇష్టపడ్డాడు అని ఒక రూమర్ ఉంది అదెంత నిజమో తెలియ ... అప్పట్లో

ప్రముఖ క్రికెటర్ రాజ్ సింగ్ దుంగార్పూర్‌ని ఇష్టపడిందనీ ఆ ఇష్టం కాస్తా పెళ్లి దాకా వచ్చేసరికి రాజ్ సింగ్ దుంగార్పూర్ ఇంట్లో "ఒక పాటలు పాడే స్త్రీ"ని కోడలుగా తెచ్చుకోవడానికి ఇష్టపడలేదని పైగా ఆమెను అడ్డు తొలగించుకోవడానికి స్లో పాయిజనింగ్ చేయించారని కూడా చాలా వదంతులు వున్నాయి. కానీ వాటిలో నిజా నిజాలు తెలియదు. కాక పోతే లతా, రాజ్ సింగ్ దుంగార్పూర్ ఇద్దరూ జీవితాంతం అవివాహితులుగానే మిగిలి పోవడం ఆ వదంతులలో నిజం ఉన్నదేమో అన్న అనుమానం కలిగించే వాస్తవం. లతా స్వరం మీద విష ప్రయోగం జరిగినప్పుడు ఆమెకు అండగా నిలబడింది మజ్రుహు సుల్తాన్ పురీ. ఆయన సేవలవల్లే ఆమె త్వరగా కోలుకుంది. ప్రతి సాయంత్రం ఆమె ఇంటికి వెళ్లి ఆమె కథలూ, కవిత్వమూ వినిపించి ఆమె డిప్రెషన్‌లోకి వెళ్లకుండా చూసేవాడు. ఆ నాలుగు రోజులూ ఆమె ఇచ్చే ఆహారాన్ని తాను టెస్ట్ చేశాకే ఆమెకు ఇచ్చేవాడు . అలా ఒకసారి మృత్యువును జయించిన లతా ఇప్పుడు కరోనాను మాత్రం జయించలేక పోయింది

లతా స్వరం మీద విష ప్రయోగం జరిగినప్పుడు ఆమెకు అండగా నిలబడింది మజ్రుహు సుల్తాన్ పురీ. ఆయన సేవలవల్లే ఆమె త్వరగా కోలుకుంది. ప్రతి సాయంత్రం ఆమె ఇంటికి వెళ్లి ఆమె కథలూ, కవిత్వమూ వినిపించి ఆమె డిప్రెషన్‌లోకి వెళ్లకుండా చూసేవాడు. ఆ నాలుగు రోజులూ ఆమె ఇచ్చే ఆహారాన్ని తాను టెస్ట్ చేశాకే ఆమెకు ఇచ్చేవాడు . అలా ఒకసారి మృత్యువును జయించిన లతా ఇప్పుడు కరోనాను మాత్రం జయించలేక పోయింది

1978లో రాజ్ కపూర్ దర్శకత్వంలో వచ్చిన "సత్యం శివం సుందరం" సినిమాలో టైటిల్ సాంగ్ సత్యం శివం సుందరం ఆ సంవత్సరంలోనే అతిపెద్ద హిట్‌గా నిలిచింది.



1970వ దశకం చివర్లో, 1980వ దశకం మొదట్లో ఆమె రెండవ తరం సంగీత దర్శకులతో పనిచేశారు. 60ల నాటి ప్రముఖ స్వరకర్తల కుమారులతో 80లలో ఆమె ఎన్నో హిట్ పాటలకు పనిచేశారు. రాహుల్ దేవ్ బర్మన్ (సచిన్ దేవ్ బర్మన్ కొడుకు), రాజేష్ రోషన్ (రోహన్)



epaper.navatelangana.com



పదిహేనవ యేట తొలి కృతిగా పిల్లల కోసం రచించిన పుస్తకం 'బాలగీతాంజలి'. ఇది 1956లో తొలి ముద్రణ పొందింది. అంతర్జాతీయ బాలల సంవత్సరం 1979 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ సౌజన్యంతో, నీలా జంగయ్య సాహిత్య రజతోత్సవ కానుగా పునర్ముద్రించారు. సారస్వత పరిషత్ నిర్వహించిన విశారద పరీక్ష పాసై, తరువాత ఉద్యోగం చేస్తూనే బి.ఒ.యల్., ఎం.ఒ.యల్ డిగ్రీలు చదివారు. తొలుత భాషోపాధ్యాయులుగా పనిచేసిన వీరు, తరువాత తెలుగు అకాడమిలో ఉద్యోగం చేశారు.

# 'బాలగీతాంజలి' కర్త నీలా జంగయ్య



- డా॥ పత్తిపాక మోహన్,
9966229548

'తెలుగు బాలలకు తెలుగె యందమురన్న / పలువురెన్నియన్న పాటియేమి? తెలుగుబాల వెలుగు కళల వెన్నెల జిల్కు / వినర తెలుగుబాల వినుతశీల!'

ఇది కవి నీలా జంగయ్య అభిమతం. 'కవిరత్న' నీలా జంగయ్య ఫిబ్రవరి, 2 1939న నల్లగొండ జిల్లా దేవరకొండ తాలూకాలోని ఇదంపల్లిలో పుట్టారు. తల్లితండ్రులు నీలా రాములమ్మ-రాజయ్యలు. పదిహేనవ యేట తొలి కృతిగా పిల్లల కోసం రచించిన పుస్తకం 'బాలగీతాంజలి'. ఇది 1956లో తొలి ముద్రణ పొందింది. అంతర్జాతీయ బాలల సంవత్సరం 1979 సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ సౌజన్యంతో, నీలా జంగయ్య సాహిత్య రజతోత్సవ కానుగా పునర్ముద్రించారు. సారస్వత పరిషత్ నిర్వహించిన విశారద పరీక్ష పాసై, తరువాత ఉద్యోగం చేస్తూనే బి.ఒ.యల్., ఎం.ఒ.యల్ డిగ్రీలు చదివారు. తొలుత భాషోపాధ్యాయులుగా పనిచేసిన వీరు, తరువాత తెలుగు అకాడమిలో ఉద్యోగం చేశారు. ఇంటర్, డిగ్రీ పాఠ్య గ్రంథాల సవరణ మొదలుకుని, సాహిత్య కోశాలు తయారు చేయడంలో పాల్గన్నారు.

'...కోట్ల వ్యయంచేసి దేవాలయాలు కడతాం, అట్లే ముందు పిల్లలకు




పాఠశాలలు కూడా నిర్మించాలెనన్న తహతహ కూడా పెద్దలకు కలిగి ఉండాలి. పిల్లలకు పుస్తకాలు కూడా రూపొందించాలె' అన్నది జంగయ్య ఆలోచనధారకు నిదర్శనం. పిల్లల పట్ల, పిల్లల చదువుల పట్ల ఆయనకున్న ప్రేమకు తార్కాణం. ఉపాధ్యాయునిగా ఉత్తమ ఆలోచనలు కలిగిన కవి నీలా జంగయ్య తన రచనల్లోనూ దానిని ప్రతి ఫలింపజేశారు.

> పిల్లలకు నీతులను, లోక రీతులను తన పద్యాల్లో చెప్పిన కవి, పిల్లల కోసం నీతి శాస్త్రం మొదలుకుని భర్తృహరి వంటి అనేకమంది కవులు రాసిన శ్లోకాలను తెలుగులో అనువాదంగా ఈ పద్యాల్లో అందించారు కవి.

'...ప్రగతిశీలమైన దేశాలు పిల్లలనే లక్షణాలుగా తీసుకొని భావి జీవితానికి బాటలు వేసుకొంటాయి' అన్నది వీరి అభిప్రాయం. అన్ని ప్రక్రియల్లో రచనలు చేసిన జంగయ్య 'వైశ్యకుల దీపిక' అనే బుర్ర కథ రాశారు. 'బతుకు బాటలో పాటల మూట' వంటి గేయ కృతులు, 'చిత్కళ' అనే పేరుతో గేయ కావ్యం రాసిన కవిరత్న నీలా జంగయ్య పిల్లలకోసం పద్యాలతో పాటు గేయాలు రాసినప్పటికీ వాటిని పుస్తకంగా తేలేదు.

నీలా జంగయ్య బహు గ్రంథకర్త. 'బుచ్చిలింగ పద్యాలు', 'రామలింగ పద్యాలు', 'శారదాంబ పద్యాలు', 'చిద్విలాసం' వంటి శతకాలు, 'జ్ఞానమందిరం', 'ఆవేదన', 'విప్లవ స్వరాలు', 'మహా ప్రపంచం' 'దర్శనం', 'కాంతిచక్రం', 'కన్యకా పరమేశ్వరి చరిత్ర', 'మాణిక్య ప్రభు చరిత్ర' మొదలగు నలభైకి పైగా గ్రంథాలు రాశారు. వీరి తొలి కృతి అయిన 'బాలగీతాంజలి' పుస్తకం నూటా ముప్పై పద్యాల 'నీతి చంద్రిక'. ప్రతి పద్యంలో దేశభక్తి, మాతృభాష పట్ల ప్రేమ కనిపిస్తుంది. 'మానవులకు సత్య మహిమంబు జయమిచ్చునట / సత్యమును పలుకలేనివాడే పాపి' అంటూ సత్యాన్ని సతతం కీర్తించే జంగయ్య 'పండితులును క్రింద నుండగ నల్బుండు




epaper.navatelangana.com

/ పీఠమెక్కి నిలువ పెద్దయగునె / కొతికొమ్మనుండ దంతికే మెగ్గురా / వినర తెలుగుబాల వినుతశీల!' అని భర్తృహరి పద్యాన్ని అత్యంత సరళంగా పిల్లల కోసం చెబుతారు.


పిల్లలకు నీతులను, లోక రీతులను తన పద్యాల్లో చెప్పిన కవి, పిల్లల కోసం నీతి శాస్త్రం మొదలుకుని భర్తృహరి వంటి అనేకమంది కవులు రాసిన శ్లోకాలను తెలుగులో అనువాదంగా ఈ పద్యాల్లో అందించారు కవి. 'విష్ణుకన్న, విశ్వేశ్వరుకన్న / తల్లితండ్రె మనకు దైవసమములు / పుడమియందు మనకు పూజ్యులు గురువులు / వినర తెలుగుబాల వినుతశీల!', 'కష్టసుఖము లిలను కావడి కుండలు / కలిమిలేములెవరికైన వచ్చు / కొన్నాళ్ళు చీకటి / వినర తెలుగుబాల వినుతశీల!', 'సజ్జనునకు చదువు సద్భూషణంబురా / విద్యవలన నరుడు విమలుడగును / ఘనతనిచ్చి విద్య ఘనులతో సరిదూచు / వినర తెలుగుబాల వినుతశీల!' వంటి పద్యాలు వీరి రచనా పటిమకు నిదర్శనాలుగా నిలిస్తే, 'ఆకలైనవేళ నంబలే అమృతంబు / చలికి దొరకు బొంతె శాలువగును / అనుభవించి చెప్పినట్టీదీవాక్యంబు / వినర తెలుగుబాల వినుతశీల!' అంటూ తాను స్వయంగా అనుభవించానని చెప్పడం గౌరవాన్ని కలిగిస్తుంది.

'సత్యముననె నరుడు సర్వజ్ఞుడనిపించు', 'పరుల కుపకరింప నిరుపమ పుణ్యంబు', 'భక్తులందు దేశభక్తుడు గాంధిరా', 'సుతుని వెల్గు తల్లి మతివెల్గు విద్యరా', 'వేషభాషలందు విద్య భూషణంబురా', 'శాంతి తల్లి మనకు-సద్వర్తనము తండ్రి / దయయె గురుడు- సూనృతమ్మె దైవ / మఖిల సద్గుణములె- ఆత్మబంధువులురా / వినర తెలుగుబాల వినుతశీల!' వంటి పద్యపాదాలు పిల్లలకు కవి అందించే తాయిలాలుగా కనిపిస్తాయి. జీవించి ఉన్నంత కాలం సాహిత్యమే లోకంగా బతికిన 'కవిరత్న' నీలా జంగయ్య, 'వాసవి సాహిత్య పరిషత్తు' స్థాపించి విశేష కార్యక్రమాలు నిర్వహించారు. 27 నవంబర్, 1991న కన్ను మూశారు.




## అందుకున్నాం

### లేంబాళ వాటిక కథలు




రచయిత : పిన్నంశెట్టి కిషన్
పేజీలు : 248
వెల : 200/-
ప్రతులకు : పిన్నంశెట్టి కిషన్
ఫ్లాట్ నెం. 107,
శాంత్‌నగర్, హైదరాబాద్.
ఫోన్: 9700230310

### వెన్నెలసుమమాలికలు (కవితా సంపుటి)



రచయిత : వల్లభుని నిర్మల ప్రసాద్
పేజీలు : 80
వెల : 150/-
ప్రతులకు : వల్లభుని నిర్మల ప్రసాద్
డోర్: నెం. 82-7-6/7, ఫ్లాట్ నెం ఎస్2
చక్రవర్తి శ్రీ నిలయం అపార్ట్‌మెంట్
రాజమహేంద్రవరం, ఫోన్: 9515437012


### స్పృహ (రాఖీ గేయ కవిత్వం)



రచయిత : డా॥ గొల్లపెల్లి రాంకిషన్
పేజీలు : 132
వెల: : 162/-
ప్రతులకు : డా॥ గొల్లపెల్లి రాంకిషన్
హౌస్: నెం. 3-217/11,
రోడ్ నెం 14, నార్త్
ప్రశాంతి హిల్స్, మీర్‌పేట్, హైదరాబాద్.
ఫోన్: 9494994896


### కోవిడ్ ఎయిడ్స్ నేను

(రెండు ప్రపంచ పీడల నుండి లక్షలాది మందికి భరోసా)



రచయిత : డా॥ యనమదల మురళీకృష్ణ
పేజీలు : 164
వెల : 200/-
ప్రతులకు : డా॥ యనమదల మురళీకృష్ణ
4-50, పెట్రోల్ బంక్ దాటక,
ఇంద్రపాలెం, కాకినాడ. ఫోన్: 9491031492

### చేప నవ్వింది (బాలల కథలు)



రచయిత : సంగనభట్ల చిన రామకిష్టయ్య
పేజీలు : 95
వెల : 100/-
ప్రతులకు : సంగనభట్ల చిన రామకిష్టయ్య
డోర్.నెం. 11-52,
గోదావరి రోడ్, ధర్మపురి 505425
జగిత్యాల, తెలంగాణ.
ఫోన్: 9908554535



epaper.navatelangana.com

# నవ్వుకుందాం రా...





పిసినారి భర్తతో రైల్లో ప్రయాణం చేస్తున్న మల్లీశ్వరి దాహమేస్తుందని గుంట నుండి చెప్తున్నా నీళ్ళు తేకపోవడంతో చిరాగ్గా అరిచింది. వాటర్ బాటిల్ కొంటారా లేదా..?

**భర్త:** "సరే లేవే. నెక్స్ట్ స్టేషన్‌లో వాటర్ బాటిల్‌తో పాటు వేడి వేడి సమోసాలు , జిలేబీలు కూడా తీసుకొస్తా.. సరేనా.."

**భార్య:** "అబ్బ... సూపర్ ...మీరు చెప్తుంటే నోట్లో నీళ్లూరుతున్నాయండి".

**భర్త:** "కదా... ఆ నీళ్ళే తాగేసేయ్... నీ దాహం తీరిపోద్ది"

**భార్య:** ...???




**అబ్బాయి:** ఇక మన పెళ్ళి జరగదు
నిన్న మీ ఇంటికి వెళ్ళా... అప్పుడే అర్థమైంది.
ఇక మన పెళ్ళి జరగదని.


**అమ్మాయి:** ఏమైంది...
మా నాన్నని కలిసావా..?

**అబ్బాయి :** లేదు, మీ చెల్లిని చూసా.....




అలిగి పుట్టింటికొచ్చిన కూతురు తిరిగికాపురానికి వెళ్తుంటే తల్లి అడిగింది. "ఏమ్మా తప్పు తెలుసుకున్నావా...?? అని.

**కూతురు:** నిజం తెలుసుకున్నా...
ఇక్కడ నా పనులు నేనే చేసుకోవాల్సి వస్తోంది.
అక్కడయితే అన్ని పనులూ ఆయనే చేస్తారు.




నేను మా అత్తగారు బజారుకెళ్లాము, అరటిపండ్లు కొందామని.

"ఎంత బాబు అరటి పండు?" అన్నాను. "రూపాకి ఒకటి" అన్నాడు".

మా అత్తగారు ఉండగా, బేరం చెయ్యకుండా కొంటే అంతే సంగతులు.

"60 పైసలకి ఇస్తావా?" అన్నాను. మొహమాటపడుతూనే..!!

"60 పైసలకి తొక్క వస్తుంది" అన్నాడు చికాకుగా

"ఇదిగో అబ్బాయి.... ఈ 40 పైసలు తీసుకుని మాకు పండు ఇవ్వు... తొక్క నువ్వే వుంచుకో!!"" అంది మా అత్తగారు.



epaper.navatelangana.com



వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ వస్తువులనే వాడాలనే వాదం లేచింది. ఈ ఉద్యమం మద్రాసు యువకులను ఆకర్షించింది. దీంతో అక్కడి ఉద్యమకారులకు మద్దతుగా చైతన్యం గల్గిన కొందరు యువకులు పెద్ద సభ నిర్వహించాలని తలిచారు. వారిలో కొమర్రాజు కూడా ఒకరు. ఇదే సమయంలో దేశ స్వాతంత్ర్యాన్ని కోరుతూ ర్యాలీలు దీస్తున్న క్రమంలో ఉద్యమ ప్రోత్సాహానికి నగదు అవసరమని తలిచి నిధి వసూలు చేపట్టి దానికి 'దీపావళి జాతీయ నిధి' అని పేరు పెట్టి ఉద్యమాన్ని సాగించారు.

## కొమర్రాజు తెలంగాణ చైతన్యానికి

# మహారాజు



- ఘనపురం సుదర్శన్,
9000470542

**స్వాతంత్ర్యోద్యమ సాహితీకారులు**

కొమర్రాజు వెంకట లక్ష్మణరావు తిమిర తెలంగాణలో వెలిగిన ప్రమిద. కాలికి పెన్ను కట్టుకొని బాధ్యతను భుజాలకెత్తుకొని నిజాం రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు ఆలోచించారు. తెలంగాణ చారిత్రక, సాంస్కృతిక సంపదను వెతకడానికి ఎన్ని చీకటి పేజీల గోడలను వెలికి తీసారో ఒక ప్రాంత వైభవం ఆ ప్రాంతంలో ఏర్పడిన గ్రంథాలయంలోనే ఉంటుందని విశ్వసించి గ్రంథాలయాల స్థాపనను ఉద్యమంలా చేపట్టారు. ఎక్కడో కన్ను తెరిచి, మరెక్కడో పెన్ను పట్టి, ఎప్పుడూ వెన్ను తిప్పక ముందుకెళ్ళిన వైతాళికుడు. కొమర్రాజు లక్ష్మణరావు- వెంకటప్పయ్య, గంగమ్మలకు మే,18, 1877 కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో జన్మించారు. లక్ష్మణరావు పుట్టిన కొన్నేండ్లకే తండ్రి పోవడంతో మేనమామ అయిన మాధవరావు దగ్గరికి భోనగిరికి వెళ్ళారు. అక్కడే ఆయన ప్రాథమిక విద్యాభ్యాసం జరిగింది. కొన్నాళ్ళకు నాగపూరులో ఉన్న మరో మేనమామ దగ్గరికి పోవడంతో నాగపూరులో ఉన్నత పాఠశాలలో చదువుకున్నారు.

అనంతరం 'జ్ఞాన విస్తార్' పత్రి కకు సహాయ సంపాదకత్వం వహించారు. ఆ తర్వాత 1897లో మాధ్యమిక విద్య పూర్తి చేసి మారిస్ కాలేజీలోనే బి.ఏలో చేరారు. 1900లో ఎం.ఏ కోసం కలకత్తా విశ్వవిద్యాలయంలో చేరారు. ఇలా పుట్టిన చోటును కాదని పరిస్థితుల ప్రభావం దృష్ట్యా వేరు వేరు ప్రాంతాలలో చదువుకొని, అక్కడి స్థానిక సంఘటనలను గమనించి జీవిస్తున్న సమాజంపై ఒక అవగాహనను ఏర్పరచుకున్నారు.

తన భర్త దివానుగా పనిచేసిన మునగాలలోనే కొడుకును దివానుగా చూడాలని కలలుగన్న తల్లి ఆశయాల్ని సార్థకం చేశారు. 1910 నాటికి తెలుగు భాష పలు వాదాలతో కుతకుతలాడుతుంది. ఏ భాషా వాదంలో రాస్తే సాహిత్యం ప్రజా వాహినికి చేరువవుతుందనే అంశంపై ఎవరి వాదనలో వాళ్ళు ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో కొమర్రాజు మాత్రం గ్రాంథిక భాషా వాదాన్ని సమర్థించి ఆ వైపే నిలబడ్డాడు. పైగా ఈ వాద విషయంలో తుది తీర్పు చెప్పడానికి మద్రాస్ ప్రభుత్వం వేసిన భాషా వ్యవహారిక కమిటీలో లక్ష్మణరావు సభ్యుడిగా ఉన్నారు. లక్ష్మణరావు జీవితంలో హాస్యాత్మక ఘటన ఒకటి జరిగింది. వడ్డాది సుబ్బారాయుడు 'సతీస్మృతీ' అనే పద్య కావ్యం రాశారు. దానిని చదివి ప్రేరణ పొందిన లక్ష్మణరావు మరాఠిలో ఒక కవితను రాశారు. దానిని చదివిన పాఠకులు, కవికి చిన్న వయసులో ఎంత పెద్ద కష్టం వచ్చెనని చాలా మంది ఆయనను పరామర్శించుటకు వచ్చారు. దాంతో అతను మళ్ళీ కవిత్వం జోలికే పోలేదట.

**ఉద్యమం:** 1905 లో బెంగాల్ విభజనను ప్రతి ఘటిస్తూ దేశంలో కొన్ని చోట్ల నిరసనలు జరిగాయి. దీనిలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి, స్వదేశీ వస్తువులనే వాడాలనే వాదం లేచింది. ఈ ఉద్యమం మద్రాసు యువకులను ఆకర్షించింది. దీంతో అక్కడి ఉద్యమకారులకు మద్దతుగా చైతన్యం గల్గిన కొందరు యువకులు పెద్ద సభ నిర్వహించాలని తలిచారు. వారిలో కొమర్రాజు కూడా ఒకరు. ఇదే సమయంలో దేశ స్వాతంత్ర్యాన్ని కోరుతూ ర్యాలీలు దీస్తున్న క్రమంలో ఉద్యమ ప్రోత్సాహానికి నగదు అవసరమని తలిచి నిధి వసూలు చేపట్టి దానికి 'దీపావళి జాతీయ నిధి' అని పేరు పెట్టి ఉద్యమాన్ని సాగించారు. ఇలా ఉద్యమానికి సహాయంగా చేపట్టిన నిధి సేకరణలో లక్ష్మణరావు ఉన్నారు. 1907లో స్వదేశీ ఉద్యమ ఆకాంక్షను దేశమంతటా తెలియ చెప్పడానికి బిపిన్ చంద్రపాల్ ఆంధ్రదేశ పర్యటన చేశారు. ఈ సందర్భంగా చంద్ర పాల్ పర్యటన బాధ్యతను మునగాల రాజా నాయని వెంకట రంగారావు లక్ష్మణరావు సూచనల మేరకు చూశారు. 1907లో నందిగామలో రాజకీయ మహాసభలు జరిగాయి. ఆ సభలకు ఆహ్వాన సంఘ కార్యదర్శిగా లక్ష్మణరావు ఉన్నారు.

**రచనలు:** శివాజీ చరిత్ర, హైందవ వీరులు, హిందూ మహాయుగం, మహమ్మదీయ మహాయుగం వంటి గ్రంథాలు అందించారు. ఆంధ్రజన సంఘానికి అనుబంధంగా 1922లో కొమర్రాజు లక్ష్మణరావు పరిశోధక మండలిని ఏర్పాటు చేశారు. కొమర్రాజు వాద, వివాదాలకు పోకుండా ఏ విషయం పట్ల అయిన సందేహం అనిపిస్తే ఆ అంశాలను ఆయన మారు పేరుతో రాశారు. అలా పత్రికల్లో కె. రామారావు పేరుతో అనేక చర్చలను ఆరంభించేవారు.

ఈ విధంగా తెలుగు నేలపై వెలిసిన ఒక మహా వైతాళికుడు 1923 జూలై, 13 నాడు 46వ యేట అకాల మరణం చెందారు. దీంతో 1931లో పరిశోధక మండలి 'లక్ష్మణరాయ పరిశోధక మండలి'గా మార్చబడింది.



epaper.navatelangana.com

# నెమలీక

## పిల్ల కుందేలు ధైర్యం!

"ఈ అడవిలో ఉన్న అన్ని జంతువులతో జాగ్రత్తగా మసలుకో ముఖ్యంగా పులితో " అంటూ తల్లి కుందేలు తన పిల్లకు జాగ్రత్తలు చెప్పసాగింది. పిల్ల కుందేలు ఆ మాటలను వింటూనే అక్కడి నుంచి గెంతు కుంటూ వెళ్ళి పోయింది!.

చీకటి పడు తోంది అయిన కూడా కుందేలు పిల్ల తిరిగి రాకపోయేసరికి తల్లి కుందేలు గాబరా పడుతూ తన పిల్లను వెదు కుతూ అడివిలో కనిపించిన జంతువులను అడుగుతూ వెళ్ళ సాగింది ఆందరూ కూడా "మాకు కనపడలేదు!" అంటూ సమాధానం ఇవ్వడంతో అడవి అంతా తిరిగి తిరిగి నీరసంతో పిల్లకు ఏంజరిగిందో అన్న ఆదుర్దాతో ఇంటిదారి పట్టింది. ఇంటికి చేరగానే గుమ్మంలో ఉన్న తన పిల్లను చూసే సరికి ఒక్కసారిగా పోయిన ప్రాణం లేచి వచ్చినట్లయింది! "ఎక్కడికి వెళ్లావు? నాకు చెప్పకుండా? ఎక్కడికి వెళ్ళవద్దు అని చెప్పానా!" అంటూ కోప్పడింది తల్లి కుందేలు. "నేను ఎక్కడికి వెళ్ళలేదు అమ్మా ఇక్కడే పక్కన పొలంలో ఆడుకుంటూ ఉన్నాను, అయిన ఎందుకు అంత కంగారు పడుతున్నావు అమ్మా?" అన్నది పిల్ల కుందేలు. "ఏం లేదమ్మా ఈ అడవిలో ఒక పులి ఉన్నది అది మనలాంటి జంతువులు కనబడితే చంపి తినేస్తుంది! ఆ పులి బారిన పడే మీ నాన్న చనిపోయాడు! నువ్వు ఎక్కడ ఆ పులి బారిన పడతావో అన్న భయం!" అన్నది తల్లి కుందేలు "లేదమ్మా ఆపదల నుంచి ఎలా బయటపడాలో నువ్వు నాకు నేర్పించావుగా నాకు ఏమీ కాదు" అన్నది పిల్ల కుందేలు "అయినా సరే నీవు జాగ్రత్తగా ఉండు" అన్నది తల్లి "అలాగేనమ్మ" అన్నది పిల్ల.

కొంతకాలం గడిచింది ఒకరోజు పిల్ల కుందేలు ఎలాగైనా సరే ఆ క్రూరమైన పులి మనసు మార్చాలని భావించి పులి ఉన్న గుహ దగ్గరకు వెళ్లి ఒక చెట్టు పక్కనుంచి ఆ గుహను గమనించ సాగింది. ఆ గుహలో ఉన్న పులి ఏదో జంతువును తింటున్నట్టు కనిపించింది! అది తినడం పూర్తవగానే గుహ దగ్గరకు వెళ్ళి "పులి మామ! ఓ పులి మామ!" అంటూ పిలిచింది. "ఎవరు? ఎవరు నన్ను పిలిచేది?" అంటూ గట్టిగా గర్జించింది పులి. ఏ మాత్రం భయపడకుండా "నేను పులి మామా కుందేలు పిల్లని" అంది. "ఎంత ధైర్యం నువ్వు నా గుహ వద్దకు వచ్చి నన్నే పిలుస్తావా?" అంది పులి. "పిలవడానికి ధైర్యం ఎందుకు పులి మామ నోరు ఉంటే చాలు!" అన్నది పిల్ల కుందేలు. ఆ మాటలు విన్న పులి ఆశ్చర్యపోయి, పిల్ల కుందేలు అమాయకపు మాటలు నచ్చి "అసలు విషయం ఏమిటి చెప్పు?" అన్నది. "నువ్వు నన్ను చంపి తినను అని మాట ఇస్తేనే నీకు చెబుతాను" అంది పిల్ల కుందేలు. "నిన్ను చంపనులే విషయం ఏంటో చెప్పు అన్నది" పులి. "ఏం లేదు పులి మామా నువ్వు తెలివిలేనివాడ వంట, మూర్ఖుడవంట! అంటున్నారు అది విన్న నాకు చాలా బాధేసింది అది నీకు చెబుదామని వచ్చాను" అన్నది.



"ఎవరు? ఎవరు? ఆ మాటలు అన్నది?" అని అరచింది పులి, "ఈ అడవిలో ఉన్న అన్ని జంతువులు నీ ముందు మంచిగా నటిస్తూ నిన్ను తిట్టి పోస్తున్నాయి" అన్నది పిల్ల కుందేలు. "అవునా!" అంటూ ఆశ్చర్యపోయిన పులి, పిల్ల కుందేలు చెప్పేవి వినసాగింది. ఆ రోజు నుంచి పులితో పిల్ల కుందేలు రోజూ కబుర్లు చెప్పసాగింది! ఆ విధంగా వారిద్దరి మధ్య స్నేహం ఏర్పడింది. పిల్ల కుందేలు చెప్పే విషయాలను పులి పూర్తిగా నమ్మసాగింది.

తన పిల్ల పులితో స్నేహంగా ఉంటుందన్న విషయాన్ని తెలిసిన తల్లి కుందేలు భయపడుతూ "నువ్వు పులితో స్నేహం చేయడం మంచిది



కాదు, అది మీ నాన్నను చంపి తినేసింది, క్రూర జంతువుతో స్నేహం మానుకో" అని నచ్చజెప్పింది కానీ పిల్ల కుందేలు "ఏమీ కాదమ్మా! ఎంత క్రూర జంతువైనా మనం చెప్పే విధానంలో సరిగ్గా చెబితే వింటుంది!, నేను పులిని మారుస్తాను నాలాగా ఇంకా ఎవరు తండ్రిని కోల్పోయి బాధపడకూడదు!" అని అన్నది పిల్ల కుందేలు. "నీ ఆశయం బాగానే ఉంది కానీ నీకు ఏమన్నా అవుతుందేమోనన్న భయం" అన్నది తల్లి కుందేలు. "నువ్వు భయపడాల్సిన అవసరం లేదు అమ్మా! మేము మంచి స్నేహితులమయ్యాం అయిన ఆపద వస్తే ఎలా ధైర్యంగా ఎదుర్కోవాలో నువ్వు నాకు నేర్పించావు కదా" అన్నది పిల్ల కుందేలు.

ఒకరోజు పిల్ల కుందేలు పులిని వెంటబెట్టుకుని తన ఇంటికి రావడాన్ని దూరం నుంచి గమనించిన కుందేలుకు ప్రాణం పోయినంత పనైంది! ఏం చేయాలో తెలియక పారి పోదామంటే పులి పక్కన తన పిల్ల ఉంది పారిపోతే దానిని చంపేస్తుందేమో అని ధైర్యం చేసి పారిపోకుండా అక్కడే ఉంది. పులితో వచ్చిన పిల్ల కుందేలు "అమ్మా! ఎందుకు కంగారు పడుతున్నావు? కంగారు పడాల్సిన అవసరం లేదు, పులి మామా పూర్తిగా మారిపోయింది! ఇప్పుడు ఈ పులి మామ జంతువులను చంపి తినకుండా కేవలం చనిపోయిన జంతువులను మాత్రమే తింటుంది!. వేటిని ఇక నుంచి చంపదు!" అన్నది "అవును మిత్రమా! కుందేలు నీ పిల్ల వల్ల నా తప్పును నేను తెలుసుకున్నాను. అడవిలో ఉన్న జంతువుల స్వభావం నీ పిల్ల నాకు తెలియచెప్పి నా కళ్లు తెరిపించింది! నన్ను క్షమించు కుందేలు మిత్రమా! నీ భర్తను చంపి తిన్నందకు, ఇక నుంచి ఏ జంతువునూ చంపి తినను నేనే కాదు ఈ అడవిలో ఉన్న అన్ని మాంసాహార జంతువులు కూడా ఈ పద్ధతినే పాటించాలి అని చాటింపు కూడా వేయిస్తాను" అన్నది పులి.

తెలివితో, చాకచక్యంతో, ధైర్యంగా ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పులి మనసును మార్చినందుకు పిల్ల కుందేలును అభినందనలతో ముంచెత్తాయి అడవిలో ఉన్న జంతువులు అన్నీ! అది చూసిన తల్లి కుందేలు ఆనందంతో మురిసిపోయింది. అప్పటి నుంచి అడవిలో ఉన్న జంతువులు అన్ని హాయిగా ఏ భయం లేకుండా జీవించ సాగాయి.


- ఏడుకొండలు కళ్ళేపల్లి,
9490832338



epaper.navatelangana.com

పుట్టి గిరిధర్

## బుడ్డోడి తెలివి - 78




## దారేది


కింద బొమ్మలో ఉన్న కోతి పిల్లకు బనానా దగ్గరకు చేరుకోవ దానికి దారి తెలియక ఇబ్బంది పడుతుంది. మీరేమైనా సాయం చేయగలరేమో ప్రయత్నించండి..!!



## చుక్కలు కలపండి

కింద ఉన్న బొమ్మలో ఆకారం పూర్తిగా లేదు. ఆ స్థానంలో చుక్కలు, పక్కన అంకెలున్నాయి. చుక్కలు కలుపుల కుంటూ వెళ్తే పూర్తి ఆకారం వస్తుంది. ట్రై చేద్దామా..





## తేడాలు

పైన కనిపిస్తున్న రెండు బొమ్మలు చూడడానికి ఒకేలా ఉన్నాయి. కాని వాటిలో 10 తేడాలు ఉన్నాయి. అవి ఏంటో కనిపెట్ట గలరేమో ప్రయత్నించండి చూద్దాం..




## రంగులేద్దాం..!

పైన బొమ్మలకు ఏయే రంగులు వేస్తే అందంగా ఉంటుందో రంగులతో కలర్‌ఫుల్‌గా మార్చండి చూద్దాం...



epaper.navatelangana.com

# పదకేళి 342 - సుధామ



**ఆధారాలు**

**అడ్డం**

1. ఒకప్పుడు తెలంగాణ ప్రాంతాన్ని ఏలిన రాజులు (5)
6. అభ్యంజనం (3)
8. వెంటనే, శీఘ్రంగా (3)
9. మీరు మేమూ ఈ ప్రపంచానికీ..... అన్నారట స్వామిజీ జుందరీమణులతో (2)
11. అంబిక, అంబాలికల తోడిది (2)
12. భుజించు (2)
14. అటుగా, అందమైన స్త్రీ (3)
16. తులసివనంలో ఈ మొక్కలా అని సామెత (3)
18. మహాభాగ్యంగా సంభాలింపబడేది (3)
22. చెన్నైరాష్ట్రం (5)

**నిలువు**

2. మాండూకం (2)
3. ఉపాయం (2)
4. సిలోన్ (3)
5. పాదరక్షలు (3)
7. మూపురం, ఒక పద్య విశేషం (2)
9. ఇది తాగేవాడికి మీసాలెత్తేవాడు ఒకడట! (3)
10 కొలువు, పని (3)
12. తలక్రిందుగా మర్కటం (2)
13. శ్మశానం చూడగా కలిగేది! (3)
15. మేఘం (2)
17. వైజాగులో ఆలస్యం (2)
19. జబర్దస్త్ టీవీ షోలో హీరోయిన్ (2)
20. భర్త (2)
21.అంతానా ముందు వదిలేయండి! (2)

## గమనిక

- సమీక్షకోసం పుస్తకాలు పంపే రచయితలు, ప్రచురణ కర్తలు రెండు ప్రతులు పంపించాలి.
- రచయితలే సమీక్షలు రాయించి పంపకూడదు.
- పుస్తకాల మీద సమీక్షలకు సంబంధించి సంపాదకులదే తుది నిర్ణయం. ఈ అంశంపై ఉత్తర ప్రత్యుత్తరాలకు, ఫోన్లలో సంప్రదింపులకు తావు లేదు.

**చిరునామా : సోపతి, నవతెలంగాణ, ఆదివారం సంచిక, ప్లాట్ నెం.21/1, ఎం.హెచ్.భవన్, అజమాబాద్, ఇండస్ట్రియల్ ఏరియా, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్-500020**

## పదకేళి- 341 జవాబు


| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 1పు | స్త | 2కం | | 3ఏ | | 4చ | ల్ల | |
| త్రి | | ఠం | | రు | | క్కె | | 5వే |
| 6క | న్ను | | 7గో | వా | | 8ర | మ | ణి |
| | | 9పి | డ | క | లు | | | |
| 10అ | ప్ప | చ్చి | | | | 11పు | వ్వు | లు |
| | | | 12బా | 13హు | 14బ | లం | | |
| 15తే | నీ | 16రు | | 17మ | డి | | 18జా | 19వ |
| లు | | క్మి | | యూ | | 20డూ | | ర్ణా |
| | 21వా | ణి | | న్ | | 22బి | డ్డ | లు |

పదకేళి పజిల్‌ని పూర్తి చేసి కరెక్ట్ సమాధానాలు రాసి పంపిన వారి పేర్లు ప్రకటిస్తాం.



epaper.navatelangana.com

## సమాధుల ఉదయాలు



కండ్లు తెరిస్తే సమాధుల్లోంచి సూర్యుడు లేచి
పలకరిత్తడు. సావుపుట్కల బతుకుమాధుర్యపు
తత్వాల్ని మోసుకొస్తున్న గాలి చెంపల మీది
నీటిబిందువుల్ని ఎత్తుకెళ్తుంది. ఇంటిముందరి
ఒంటరి వేపచెట్టు వేర్లు పాతిపెట్టబడ్డ నా జాతి
మూలవాసులతో ఎడతెగని వాదనలో మునిగి
సమాధి స్థితిలోకి జారుకుంటయి.
అదే పనిగా దేహం మీది తూట్లను
లెక్కబెడుతుంటాడొకడు. నేలకు కన్నం చేసి
కళ్లెర్రజేస్తూ ఊపిరిని ఊదుతుంటాడింకొకడు.
ఒకడిది ఉన్మాదం. ఇంకొకడిది దినచర్య.
పడిపోతున్న రాతిగోడల్ని నిలబెడుతుంటాను.
పట్టుదప్పి ఒంటిని చిద్రం చేసుకుంటాను. ఆకుపచ్చ
నవ్వుతో వేపచెట్టు కన్నార్పకుండ చూస్తూ రోజూ
నిట్టూరుస్తుంది.
గాలి చొరబడని కొలిమి గదుల్లో సహజీవనం
చేస్తున్న జనాల సాహసానికి నోరెళ్లబెడుతుంటాను.
వెళ్తూవెళ్తూ కాసింత బూడిద నోట్లో వేస్తూ కాషాయం
రెపరెపలాడుతుంటుంది. సమాధుల్లోంచి లేచిన
విగ్రహాలు పూజలందుకుంటయి.
ఏమీ కానట్టు.. ఇంకేమీ జరగనట్టు.. ఎవరూ
ఏర్పాటుజేయనంత తేజస్సుతో మరో ఉదయం
పలకరించి వెళ్తుంది.

- బండారి రాజ్ కుమార్
9959914956

## తోపుడు బండి ...

కూడలిలో తోపుడు బండి చుట్టూ
తోసుకుంటూ తోసుకుంటూ జనం !
బండి బహు చిన్నదే !
వస్తువులు అంగడి అంగడిగా
పుష్పక విమానంలో ఉన్నట్లే
పెద్ద షాపులాగే షోకుల బండి

తోపుడు బండి చుట్టూ గుంపు గుంపుగా ఉన్నది
ఆడంబరంగా ఉన్నవాళ్లు కాదు !
భేషుగ్గా తృప్తిగా ఉన్నామనే నిరాడంబరులే

చిన్న చిన్న వస్తువుల కోసమైనా
సందడిగా తోపుడు బండి వద్ద
జనం బేరసారాలు తక్కువేం కాదు
ఎంత వారికి అంత బేరసారాల కళ

పేస్ట్ బ్రష్ షేవింగ్ మిషిన్‌లు
టీ ఫిల్టర్ ఐరన్ పిచు చిన్న కత్తెరలు
చిన్న చిన్న బొమ్మలు -
పెద్దగా కొలువు తీరినట్లే
జాతరగా తోపుడు బండి మీద బహు జనం బజార్ !
అద్దాల బీరువాల్లో లేవని
ఇవేం తక్కువ నాణ్యత ఉన్నట్లు కాదు
భేషుగ్గా పనిచేస్తాయి
పనికి వెనుక ముందు కావు ముందుకే
ఒకటి కొంటే ఇంకోటి ఉచితం
మైకులో అందరి చెవిలో తోపుడు బండి
జనాకర్షణ ధనాకర్షణ మంత్రం !

ఉదయమే తోపుడు బండితో పాటు
పైన సూర్యుడూ నడుస్తాడు
సూర్యుడు తోపుడు బండి వాడు
ఇద్దరూ ఒకేసారి ఇంటికి చేరుతారు
ఇద్దరూ కర్మ యోగులే

తోపుడు బండి చిన్న చిన్న గల్లి గల్లీలో
కదలిపోతున్న షాపింగ్ మాలే మరి !

- కందాళై రాఘవాచార్య, 8790593638



epaper.navatelangana.com




# చైతన్య విజ్ఞాన కెరటం చిలుకూరు బాపూజీ గ్రంథాలయం



- డా॥ రవి కుమార్ చేగొని, 9866928327

**జా**తీయోద్యమం, నైజాం వ్యతిరేక ఉద్యమం, తెలుగు భాష పరిక్షణ ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాలకు గ్రంథాల యోద్యమం ఊపు నిచ్చింది. గ్రంథాల యాలు విజ్ఞాన దీపికలు గానే కాకుండా భావదాస్యానికి, బానిసత్వానికి వ్యతిరే కంగా ప్రజల్లో చైతన్య స్ఫూర్తిని నింపడానికి, పోరాట పటిమను దేశభక్తిని ప్రబోధించేటానికి, సంఘీభావానికి కేంద్ర బిందువు లయ్యాయి.

నాడు నల్లగొండ జిల్లా చిలుకూరు నందు 1941లో ఎనిమిదవ ఆంధ్ర మహాసభ జరిగింది. తొలుత ఈ మహా సభలను బేతవోలులో నిర్వహించాలను కున్న కొన్ని రాజకీయ కారణాల వల్ల చిలుకూరుకు మార్చడం జరిగింది. దీనికి కమ్యూనిస్టు ఉద్యమనేత రావి నారాయణ రెడ్డి గారు అధ్యక్షత వహించారు. అప్పటికే నాయకులు మితవాదులు, అతి వాదులుగా చీలిపోవడంతో ఈ సభకు ప్రాధాన్యత సంతరించుకున్నది. అధ్యక్షులు రావి నారాయణరెడ్డి గారు ప్రసంగిస్తూ కౌలు సమస్యలు, వెట్టిచాకిరి, రైతుల సమస్యలు, స్త్రీల సమస్యలు వంటి అంశాలపై సుదీర్ఘంగా ప్రసంగించారు. రావి నారాయణరెడ్డి అధ్యక్ష కాలంలో ఆంధ్ర మహాసభ తరుపున విద్య వారం 1941 (అక్టోబర్ 19 నుంచి 25 వరకు), బేగారి వారం 1941 (డిసెంబర్ 25 నుంచి 1942 జనవరి 1 వరకు నిర్వహించారు) జిల్లాల వారీగా గ్రామాలు విస్తృ తంగా పర్యటిస్తూ విద్యాలయాలు నెలకొల్పాలని, గ్రంథాలయాలు స్థాపిం చాలని ప్రచారం నిర్వహించి రైతులకు, దినసరి కూలీలకు, కార్మికులకు, విజ్ఞానాన్ని పంచి వారిని చైతన్యవం తుల్ని చేసేందుకు ప్రయత్నం చేశారు.

అందులో భాగంగా రైతులకు విజ్ఞానం అందించాలనే తపనతో అష్టమ ఆంధ్ర మహాసభ స్ఫూర్తితో చిలు కూరులో రావి నారాయణ రెడ్డి చేతుల మీదుగా చిలుకూరులో "రైతు గ్రంథా లయం" అంకురార్పణ జరిగింది. అష్టమ ఆంధ్రమహాసభలకు వాలంటీర్లు గా పనిచేసిన దొడ్డా నర్సయ్య, మంత్రి ప్రగడ వెంకటేశ్వరరావు, సంక్రాంత్రి రామయ్య వంటి యువకులు జనంలో విజ్ఞానం అందించాలని తృష్ణ వారికి కలిగిందే తడువుగా తమ ఊరిలో ఉన్న సర్కార్ ముసాఫిర్ బంగ్లాలలో ఒక గదిని ఆక్రమించి ఒక చిన్న గ్రంథాలయంను ఏర్పాటు చేశారు.



epaper.navatelangana.com

తొలుత ఈ గ్రంథాలయంలో అణా గ్రంథమాల గ్రంథాలు, కొన్ని రాజకీయ గ్రంథాలు, గోల్కొండ పత్రికలు, వార పత్రికలు, ఉర్దూ పత్రికలు మాత్రమే వచ్చేవి. ఆ గ్రంథాలయంలో నిత్యం వ్యవసాయం పైన , రైతుల సమస్యల పైన, బానిస వ్యవస్థ పైన చర్చలు జరుగుతుండేవి. ఈ గ్రంథాలయానికి స్థలాన్ని కీర్తిశేషులు అమర నాయిని రంగారావు (దేశ్ముఖ్), అలివేలు మంగమ్మ దానంగా ఇచ్చారు. ఈ స్థలం కొత్త పాత ఊరు మధ్య కూడలిలో ఉన్నది. చిలుకూరు ప్రాంతంలోని సాహిత్యకారులు, జాతీయోద్యమ నాయకులు, యువకులు అందరూ కలిసి చందాలు సేకరించి వారపత్రికలను, మాస పత్రికలను, దిన పత్రికలు తెప్పించి ప్రజలకు అందుబాటులో ఉంచే వారు. వారిలో దొడ్డ నర్సయ్య, సంక్రాంతి రామయ్య, మంత్రిప్రగడ రామారావు, అత్తలూరి రామయ్య, ధరణి కొండయ్య తదితరులు అందరూ కలిసి అప్పటికి గ్రంథాలయోద్యమ నాయకులైనా అయ్యంకి వెంకటరమణయ్య, గాడిచర్ల హరిసర్వోత్తమ రావు, ఈ ప్రాంత వాసి అయిన కోదాటి నారాయణరావు, పిలుపు నందుకుని గ్రంథాలయ అవసరాన్ని గుర్తించి నూతన పక్కా భవనం కొరకు ప్రయత్నం చేయ సాగారు. తొలుత ఈ గ్రంథాలయంలోని గ్రంథ సంపద 600 మాత్రమే, తరువాత 1960వ దశకంలో మూడు వేలు పైచిలుకు పుస్తకాలు, 1970వ దశకం ఆరు వేల పై చిలుకు, పుస్తకాలు అందుబాటులో ఉండేవి.

**ప్రస్తుతం ఈ గ్రంథాలయంలో 10000 గ్రంథ సంపద అందుబాటులో ఉన్నది ప్రాచీన తెలుగు సాహిత్యం మొదలుకొని, కమ్యూనిజం, సోషలిజం, జాతీయోద్యమ, సాహితీవేత్తల, రాజకీయ నాయకులు జీవిత చరిత్రలు, వివిధ భాషల పుస్తకాలు, సాంఘిక, రాజకీయ, ఆర్థిక విషయాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.**

1959 మార్చి 23వ తేదీన నాటి కార్మిక శాఖ స్థానిక పరిపాలన శాఖ మంత్రి దామోదరం సంజీవయ్య గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1964 నాటి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు క్రీస్తు శేషులు గును గుంట్ల చిన్న అప్పయ్యచే భవన శంకుస్థాపన జరిగింది. భవన నిర్మాణం, గ్రామ పెద్దలు కలిసి సహాయ సహకారాలతో యువకులు రాళ్ళు, ఇటుకలు పేర్చి శ్రమదానంతో గ్రంథాలయాన్ని సొంతంగా నిర్మించు కున్నారు. దీనికి బాపూజీ గ్రంథాలయంగా నామకరణం జరిగింది.



1972 ఏప్రిల్ 16న గ్రంథాలయ డైరెక్టర్ కె.వి.వి సుబ్బారావు, అప్పటి కలెక్టర్ కే ఒబయ్యాలచే శాఖ గ్రంథాలయం గా ప్రారంభోత్సవం చేశారు. 1991– 92లో అప్పటి సర్పంచ్ కస్తూరి అంజయ్య గ్రామ పంచాయతీ సభ్యులు తీర్మానం 80 వేల రూపాయలు ఇచ్చారు. అదే సమయమున పాత భవనానికి పదివేల రూపాయలతో అప్పటి మండల అధ్యక్షుడు దొడ్డ నారాయణ రావు మండల నిధులతో రిపేరు చేయించారు. దాతలు బీరువాలు, కుర్చీలు, సీలింగ్ ఫ్యాన్, టీవీ సెట్, గోడ గడియారాలు, రేడియోలు, పుస్తకాలు మొదలగు వాటిని సమకూర్చారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ, గ్రామ పెద్దలు గ్రంథాలయాల అభివృద్ధికి నిరంతరం ప్రయత్నం చేస్తున్నారు . అనేక సామాజిక, సాహిత్య, వైజ్ఞానిక సమావేశాలను నెలవుగా కొనసాగుతున్నదీ గ్రంథాలయం.

నిజాం నిరంకుశ పాలనకు, దాష్టీకానికి వ్యతిరేకంగా గన్నును ఎక్కుపెట్టి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పోరాడిన దొడ్డా చిలుకూరు గ్రంథాలయ రజతోత్సవం ద్వారా విజ్ఞాన ఉద్యమానికి నాంది పలికాడు. దొడ్డా నర్సయ్య అధ్యక్షతన1997 ఏప్రిల్ 17, 18, 19 తేదీలలో గ్రంథాలయ రజితోస్వం 133 మంది సభ్యులతో 33 కమిటీలతో ఘనంగా నిర్వహించారు. వీటికి ప్రధాన కార్యదర్శి గుజ్జుల వీరారెడ్డి చక్కటి సేవలందించారు.

మాజీ ఎమ్మెల్యే దొడ్డా నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ పాత్రికేయులు ఎ.బి.కె.ప్రసాద్, వావిలాల గోపాలకృష్ణయ్య ప్రముఖ స్వాతంత్ర సమర యోధులు తుర్లపాటి కుటుంబరావు, వేణు, పల్లి చందర్ రావు,లు పాల్గొన్నారు. రజితోత్సవాల సంచికను బాల గోపాల కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంగ్లేయులు దేశాన్ని ముక్కలు చేయడానికి ప్రయత్నిస్తున్నారని అదేవిధంగా నల్లవారు తమ పబ్బం గడుపుకోడానికి ప్రజల మధ్య కుల మత ప్రాంతీయ వైషమ్యాలను చేపడుతున్నారని పచ్చటి గ్రామాలను ముక్కలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రంథాలలో చెందిన యువకులు నాటు జాతీయోద్యమంలో క్రియాశీలక పాత్ర నిర్వహించారు ఉద్యమాన్ని ముందుకు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రసంగించారు. మిర్యాలగూడ శాసనసభ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నాటి మున్సిపల్ చైర్మన్ జట్టుకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు సభ అనంతరం "రైతు భారతం" నాటకంను ప్రదర్శించారు

రెండవ రోజు దొడ్డ నారాయణ రావు, నాటి తెలుగు విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ నాయని కృష్ణకుమారి, జిల్లా పరిషత్ చైర్మన్ రవి కుమార్ తదితరులు పాల్గొని గ్రంథాలయాల ఆవశ్యకత ప్రభుత్వ విధానాలు గురించి మాట్లాడారు. నాటి ఎంపీ ధర్మభిక్షం మాట్లాడుతూ గ్రంథాలయం వల్లనే నేను ఇంత స్థాయికి ఎదిగాను అని, టి కాంతారావు మాట్లాడుతూ విష



epaper.navatelangana.com



గ్రంథాలయంలో ఉన్న గ్రంథ సంపదనంతా ఆధునీకరణ చేయవలసిన అవసరం ఉన్నది ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పాఠకులకు ఏమైతే అవసరము వాటిని అందించవలసిన బాధ్యత గ్రంథాలయ నిర్వాహకులకు పైన ఉన్నది అదేవిధంగా ఆ గ్రంథాలయంలో ఉన్న అద్భుత జ్ఞాన సంపదను డిజిటల్ చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఉన్నది. ఇలాంటి గ్రంథాలయంను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించి దీనిని పరిశోధన కేంద్రంగా ఉన్నతీకరించే ప్రయత్నం చేయాలి ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలు స్పందించవలసిన అవసరం ఉన్నది.

సంస్కృతి వ్యాప్తి చేస్తున్న టీవీల వల్ల యువత భవిత చెడిపోతుందని గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని కోరారు. స్వాతంత్ర సమరయోధుడు కోదాటి నారాయణరావు మాట్లాడుతూ ప్రతి ఇంట్లో గ్రంథాలయం ఉండాలని ఒకవేళ లేకపోతే ఆత్మలేని శరీరంగా కనబడుతుందని తెలిపారు.

చివరి రోజున కోదాడ శాసనసభ సభ్యులు వెనేపల్లి చందర్ రావు అధ్యక్షత వహించారు. వీరగంధం వెంకట సుబ్బా రావు హరికథ గానం చేశారు... ఈ సమావేశానికి ఎలిమినేటి మాధవ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వీరితో పాటు ఆరుట్ల కమలాదేవి, బోయ జంగయ్య, సూర్యాపేట ఎమ్మెల్యే ఆకారపు సుదర్శన్ పాల్గొన్నారు.

1960 నుంచి 2005 వరకు నిత్యం ఈ గ్రంథాలయం దిన దిన ప్రవర్థమానంగా అభివృద్ధి చెందుతూ రెండు వందల మంది పాఠకులు ఈ గ్రంథాలయానికి వచ్చేవారు. ప్రస్తుతం 700పైచిలుకు శాశ్వత సభ్యులు ఈ గ్రంథాలయానికి కలరు. ప్రస్తుతం 10 దినపత్రికలు పదిహేను వారపత్రికలు, పన్నెండు మాస పత్రికలు, ఈ గ్రంథాలయానికి వస్తున్నాయి. ప్రస్తుతం ఈ గ్రంథాలయంలో 10000 గ్రంథ సంపద అందుబాటులో ఉన్నది ప్రాచీన తెలుగు సాహిత్యం మొదలుకొని, కమ్యూనిజం, సోషలిజం, జాతీయోద్యమ, సాహితీవేత్తల, రాజకీయ నాయకులు జీవిత చరిత్రలు, వివిధ భాషల పుస్తకాలు, సాంఘిక, రాజకీయ, ఆర్థిక విషయాలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు ప్రస్తుత కాలమాన పరిస్థితులకు ఏవైతే అవసరమో గుర్తెరిగి వాటిని (పోటీ పరీక్షలు కావలసిన పుస్తకాలు ఉద్యోగ సోపానం, ఇండియా టుడే, విజేత కాంపిటీషన్, వివేక్, కాంపిటీషన్ సక్సెస్ రివ్యూ, యోజన, ఎంప్లాయ్ మెంట్ న్యూస్) ఇలా తెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. ఒక నాడు రైతులకు, మధ్య తరగతి ప్రజలకు విజ్ఞానాన్ని అందించడంలో ప్రముఖ పాత్ర పోషించి ప్రస్తుతం నిరుద్యోగ యువ తకు విజ్ఞానం అందించే కల్పతరువుగా మారింది.

ప్రస్తుతం ఈ గ్రంథా లయం పరిస్థితి కాంతివిహీనంగా ఉన్నది అను కున్నంత స్థాయిలో సేవలందించడంలో వెనుకంజలో ఉంది దానికి కారణం ఆర్థిక వనరుల కొరత, భౌతిక వనరుల సమస్య (కొత్త బిల్డింగ్ నిర్మించాల్సిన అవసరం ఉన్నది), గ్రంథ పాలకుల లేమి, ప్రస్తుత పాఠకులకు కావలసిన పుస్తకాలు, ఉచిత ఇంటర్నెట్ సదుపాయం ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది.

ఈ గ్రంథాలయంలో ఉన్న గ్రంథ సంపదనంతా ఆధునీకరణ చేయవలసిన అవసరం ఉన్నది ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా పాఠకులకు ఏమైతే అవసరము వాటిని అందించవల సిన బాధ్యత గ్రంథాలయ నిర్వాహకులకు పైన ఉన్నది అదేవిధంగా ఆ గ్రంథాల యంలో ఉన్న అద్భుత జ్ఞాన సంపదను డిజిటల్ చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఉన్నది. ఇలాంటి గ్రంథాలయంను సంరక్షించి భవిష్యత్ తరాలకు అందించి దీనిని పరిశోధన కేంద్రంగా ఉన్నతీకరించే ప్రయత్నం చేయాలి ముఖ్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సహాయ సహకారాలు స్పందించవలసిన అవసరం ఉన్నది.

అప్పటికీ ఇప్పటికీ నల్లగొండ జిల్లాలో జరిగిన అనేక ఉద్యమాల్లో చిలుకూరు గ్రంథాలయం యొక్క పాత్ర అజరామం.





# "కెరీర్ గ్యాప్‌ను అధిగమించడం ఎలా?"

**అంతర్జాతీయ సంస్థలు వెల్లడించిన సర్వేల ప్రకారం ప్రతి ఏటా 4శాతం నుంచి 59శాతం వరకు కెరీర్ గ్యాప్ నమోదవుతున్నది. కెరీర్ గ్యాప్ ఎదుర్కొంటున్న వాళ్లలో మహిళలు 73శాతం కాగా పురుషులు 47శాతం ఉన్నారు. కారణాలేవైనా కెరీర్ బ్రేక్ ఏర్పడి, గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా యువతీయువకుల ఉపాధికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇందుకు కోవిడ్ కూడా ఒక ప్రధాన కారణం. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఆకస్మికంగా ఉద్యోగాల నుంచి తొలగించబడి జీవనోపాధిని కోల్పోయారు. ఈ నేపథ్యంలో యావన్మంది యువత పునరుపాధి కొరకు నిరీక్షిస్తున్నారు.**



**-డా॥ బెల్లి యాదయ్య, 98483 92690**

**యు**వతీయువకులు కోర్సులు పూర్తికాగానే తమతమ నైపుణ్యాల మేరకు అందివచ్చిన అవకాశాల మేరకు ఏదో ఓ కంపెనీలో ఉద్యోగంలో చేరిపోతుంటారు. కొంత కాలం పనిచేశాక ఆ ఉద్యోగం మానేస్తారు. మళ్లీ ఉపాధి కోసం ఆయా చోట్లకు రెజ్యూమ్ పట్టుకొని మరోచోట ప్రయత్నిస్తుంటారు. ఉన్న ఉద్యోగం పోయి, మరొకటేదో చేయాలనుకుని అదీ దొరక్క కొందరు అనేక అవస్థలు పడుతుంటారు. కొలువులే దొరకని గడ్డు రోజుల్లో చేస్తున్న ఉద్యోగాన్ని ఎందుకు మానేశారు?

మళ్లా కంపెనీల దారిబట్టి ఎందుకు తిరుగుతున్నారనిపిస్తుంది చూసే వాళ్లెవరికైనా. ఎలాగో అలాగా మళ్లీ పోయిన కంపెనీలోనో, మరొకచోటనో అనేకపాట్లు పడి మళ్లీ ఉద్యోగంలో సంపాదిస్తారు. ఉద్యోగుల మొదటి ఉద్యోగానికీ రెండో ఉద్యోగానికీ మధ్య ఏర్పడిన ఈ అంతరాన్ని లేదా ఖాళీనే 'కెరీర్ గ్యాప్ (Career Gap/Career Break) అంటారు. ఆస్ట్రేలియన్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్, మోన్ స్టర్ ఇండియా సర్వే-2021 మొదలుకొని వివిధ అంతర్జాతీయ సంస్థలు వెల్లడించిన సర్వేల ప్రకారం ప్రతి ఏటా 4శాతం నుంచి 59శాతం వరకు కెరీర్ గ్యాప్ నమోదవుతున్నది. కెరీర్ గ్యాప్ ఎదుర్కొంటున్న వాళ్లలో మహిళలు 73శాతం కాగా పురుషులు 47శాతం ఉన్నారు. కారణాలేవైనా కెరీర్ బ్రేక్ ఏర్పడి, గత రెండు ఆర్థిక సంవత్సరాలుగా యువతీయువకుల ఉపాధికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇందుకు కోవిడ్ కూడా ఒక ప్రధాన కారణం. ప్రపంచ వ్యాప్తంగా కోట్లాది మంది ఆకస్మికంగా ఉద్యోగాల నుంచి తొలగించబడి జీవనోపాధిని కోల్పోయారు. ఈ నేపథ్యంలో యావన్మంది యువత పునరుపాధి కొరకు నిరీక్షిస్తున్నారు. కొత్త ఉద్యోగాన్ని చేజిక్కించుకునేందుకు కావాల్సిన 'నైపుణ్యాల పెంపు (Skilling Up)మీద అంతా దృష్టి సారించారు. వీళ్లకు శిక్షణ ఇచ్చేందుకు Tinkerly, NEXT Wave,ZELLEDUCATION, Skil Up India, NSTI లాంటి 'ఎడ్-టెక్ సంస్థలు' ఎన్నో ముందుకొస్తున్నాయి.

వదిలేసిన ఉద్యోగానికీ పునర్ని యామకానికీ మధ్యన

ఉపాధి అవకాశాల మెరుగుదల కొరకు చేసే ప్రయత్నాలను, అధిగమించే ఆక్షేపణలను 'కెరీర్ గ్యాప్ మేనేజ్ మెంట్' అంటారు. నిరాశకు లోను కాకుండా నైపుణ్యాల్లో వర్కింగ్ స్టైల్‌లో అవసరమైన మార్పులతో నూతనోత్సాహంతో కెరీర్ ను Re-Plan చేసుకోవడమే ఇప్పుడు యువత ముందున్న ప్రధాన కర్తవ్యం.

కెరీర్ కన్సల్టెంట్స్ చెబుతున్న దాని ప్రకారం చూస్తే కెరీర్ గ్యాప్‌కు ముఖ్యంగా రెండు రకాల కారణాలు కనిపిస్తున్నాయి. అవి 1. వ్యక్తిగత కారణాలు (Personal Reasons) 2. వృత్తిగత కారణాలు (Professional) వ్యక్తి గత కారణాల్లో ప్రధానంగా – అనారోగ్యం (illness) కుటుంబ అత్యవసరాలు (Family Emergencies), కుటుంబంతో గడపడానికి సమయం లేకపోవడం (Taking time out for family and children),



epaper.navatelangana.com

ఉన్నత విద్యకు వెళ్లడం (To further study), సరియైన కెరీర్ ను ఎంచుకోవడం (Find the right career) అనేవి కనిపిస్తున్నాయి.ఇక వృత్తిపరమైన కారణాల్లోకి వెళ్తే- పై అధికారుల వేధింపులు (Fired by the employers), నిర్వహిస్తున్న హోదా పని వత్తిడితో కూడుకున్నది కావడం (Position was made redundant), క్షేత్ర స్థాయిలో పనిసంస్కృతి-వైరుధ్యాలు (Problems with culture of work place), రెజ్యూమ్‌కు భిన్నమైన పనులు చేయాల్సిరావడం (Hacks to hide employment gap from resume) మొదలైనవి ప్రభావితాంశాలుగా అగుపిస్తున్నాయి.అది ఎంత పెద్ద హోదా అయినా, ఎంత పెద్ద కంపెనీ అయినా ఒక్కసారి నిరాసక్తత ఏర్పడిందంటే అక్కడ పనిచేయడం ఎంతో కష్టం అంటున్నారు అభ్యర్థులు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డిజిటల్ మార్కెటింగ్ మొదలగు విషయాల్లో మునపటికంటే మెరుగుపడకపోతే

జాబ్-రిఎంట్రీ అసలు సాధ్యపడదంటున్నారు 'కెరీర్ ఛాలెంజెస్ డ్యూరింగ్ గ్లోబల్ అన్సర్టెనిటి' గ్రంథ కర్త సరబ్జిత్ సింగ్. జాబ్ మార్కెట్ గురించి మాట్లాడుతూ 'కొత్త నైపుణ్యాలతోనే నూతనోద్యోగాలు లభిస్తాయనే సత్యాన్ని అందరం గ్రహించాలి' అంటాడు. కెరీర్ బ్రేక్ సర్వే-2005 పేర్కొన్నట్టు ఆరు మాసాల నుంచి రెండు సంవత్సరాల వరకు అభ్యర్థులు వ్యవధి తీసుకోవచ్చు. ఇంతకు మించి కెరీర్ బ్రేక్ ఉన్నట్టైతే మళ్లీ స్థిరపడం కష్టమే మరి. ఉత్పత్తి,సేవలు అది ఏ సెక్టార్ అయినా నలభై ఐదేండ్లు దాటినవాళ్లు ఎట్టిపరిస్థితిలోనూ కెరీర్ బ్రేక్ తీసుకోరాదంటున్నారు మేనేజ్మెంట్ రంగ నిపుణులు. ఉద్యోగానికి ఉద్యోగానికి మధ్య విరామాన్నియూరప్ లో 'అడల్ట్ గ్యాప్ ఇయర్' అని, అమెరికాలో 'సబ్బాటికల్' అంటారు. ఈ సమయంలో అభ్యర్థులందరు దాదాపుగా అనుభవాల మదింపు, నైపుణ్యాల పెంపు పైన్నే దృష్టిసారిస్తారు. వెనుక బడిన దేశాల్లో కెరీర్ గ్యాప్ అనేది ఆగిపోవడం లేదా తిరిగి అదే చేయడం (Stop or U-turn) గా మారిపోయింది. మానవ స్వభావం విషయంలో సామాజిక శాస్త్రవేత్తలు రెండు విషయాల్ని స్పష్టంగా తేల్చి చెబుతారు. అవి.1. సాధారణంగా ప్రజలు హేతుబద్దంగానే ఆలోచిస్తారు, ఆచరిస్తారు, 2.అభిమానం, భయం, ద్వేషం తమను ఆవహించిన సందర్భాల్లో హేతుబద్దతకు ఎడం జరుగుతారు. కెరీర్ ఎంపికకూ, కెరీర్ బ్రెక్‌కూ లోతుగా ఆలోచిస్తే ఇవే ముఖ్య కారణాలుగా ఉంటున్నాయి.

కెరీర్ బ్రేక్ వల్ల తలెత్తే ఇబ్బందులను అధిగమించడానికి సంబంధించి మానసిక శాస్త్రవేత్తలు మేనేజ్మెంట్ పండితులు విద్యా కోణంలోఎన్నో పరిశోధనలు చేస్తున్నారు. ఈ తరహా పరిశోధనలో న్యూయార్క్ విశ్వవిద్యాలయానికి చెందిన ఆచార్యులు Dr.Michael Woodward ప్రసిద్ధుడు. Exicutive Coaching విభాగంలో ఈయన రాసిన The You Plan:A 5-step guide to Training Charge of Your Career in the New Economy'అనే గ్రంథం ఎంతో ఉపయుక్తమైంది.ఈ గ్రంథం ఉద్యోగ జీవితంలో వ్యక్తుల నడవడిని శాస్త్రీయంగా విశ్లేషిస్తుంది. పని లేదా వ్యవహార నిర్వహణలో 1. ప్రమాణాలు (Values), 2.ఆంతర్యాలు (Intrinsics), 3.ఆతురత (Passion), 4.సారం లేదా వైయక్తిక ముద్ర (Essence or Personal brand), 5.కార్యాచరణ ప్రణాళిక (Road map) అనే ఐదు అంశాలకుండే ప్రాముఖ్యతను The You Plan విశదీకరిస్తుంది."అన్నీ మన మంచికే" అనే ఒక లోకోక్తి మనకు తెలిసిందే.ఇది కెరీర్ బ్రేక్‌కు కూడా అన్వయించుకోవచ్చు. కేరీర్ బ్రేక్ వల్ల వ్యక్తికి కొత్త పర్స్పెక్టివ్ (Gain new perspective), కొత్త నైపుణ్యాలు (Gain new skills), కుటుంబ సంబంధాల పటిష్ఠత (Improve Family relationship), ప్రతికూల పరిసరాల నుంచి వైదొలగడం (Get away from negetive work environment), సామర్థ్యాల పునరంచనా (It can help you reasses your career), లక్ష్యాల మీద పునఃకేంద్రీకరణ (It can help you refocus your goals), అదనపు విద్యాంశాలను అందిపుచ్చుకోవడం You can engage in extra curricular activities), మానసిక ఆరోగ్యంపై దృష్టి పెట్టడం Look after your mental health), స్వీయ ప్రేరణ పొందడం (Self-motivation), అనూహ్య ఫలితాల సాధన (It can bring you unexpected results)

జాబ్-
రిఎంట్రీ అసలు
సాధ్యపడదంటున్నారు 'కెరీర్ ఛాలెంజెస్
డ్యూరింగ్ గ్లోబల్ అన్సర్టెనిటి' గ్రంథ కర్త సరబ్జిత్
సింగ్. జాబ్ మార్కెట్ గురించి మాట్లాడుతూ 'కొత్త
నైపుణ్యాలతోనే నూతనోద్యోగాలు లభిస్తాయనే సత్యాన్ని
అందరం గ్రహించాలి' అంటాడు. కెరీర్ బ్రేక్ సర్వే-2005
పేర్కొన్నట్టు ఆరు మాసాల నుంచి రెండు సంవత్సరాల వరకు
అభ్యర్థులు వ్యవధి తీసుకోవచ్చు. ఇంతకు మించి కెరీర్ బ్రేక్
ఉన్నట్టైతే మళ్లీ స్థిరపడం కష్టమే మరి. ఉత్పత్తి,సేవలు అది
ఏ సెక్టార్ అయినా నలభై ఐదేండ్లు దాటినవాళ్లు
ఎట్టిపరిస్థితిలోనూ కెరీర్ బ్రేక్ తీసుకోరాదంటున్నారు
మేనేజ్మెంట్ రంగ నిపుణులు





epaper.navatelangana.com

మొదలైన ప్రయోజనాలు కెరీర్ గ్యాప్ వల్ల సమకూరతాయని 'Half The Sky' అనే కెరీర్ ప్లాట్ ఫాం వెల్లడిస్తోంది.

రామాయణ మహేతిహాసం ఉద్ఘాటిస్తున్నట్టు "మనోహి హేతుః సర్వేషామింద్రయాణాం ప్రవర్తనే" సకలేంద్రియాల ప్రవర్తనకు మనస్సే కారణం కనుక మానసిక దృఢత్వ సాధనకు కెరీర్ బ్రేక్ బాగా ఉపయోగపడుతుంది కూడా. ఐ క్యూ అంటే ప్రజ్ఞాలబ్ధి. అనేది నిజమే.ఐతే, ప్రజ్ఞాలబ్ధిని వినూత్న కల్పనా లబ్ధి (Innovation quotient) గా మలచు కునేందుకు కెరీర్ గ్యాప్ నిస్సంకోచంగా దోహదపడగలదు.

ఏదేని వృత్తి,ఉద్యోగం పొందగలగడం అనేదివ్యక్తి సామర్థ్యాలకే నిదర్శనం. అట్లాగే వృత్తి, ఉద్యోగం నుంచి తొలగించబడినప్పుడు లేదా వైదొలగినప్పుడు కూడా వ్యక్తి సామర్థ్యాల లోపం లేదా సామర్థ్యాల సంఘర్షణే కారణమని అర్థంచేసుకోవాలి. మరి, కెరీర్ బ్రేక్‌లో ఎవళ్లకు వాళ్లు ఏం చేయాలో కూడా నిపుణులు సూచిస్తున్నారు. ఇంతకు ముందు ప్రస్తావించినట్టు కెరీర్‌కు బ్రేక్ ఏర్పడినప్పుడు అంతకు ముందుదాకా ఎంతటి వర్క్ రికార్డు ఉన్నా మళ్లీ ఒక పర్యాయం 'గ్యాప్ మేనేజ్మెంట్‌లో ఆరేడు అంశాలపై ప్రధానంగా దృష్టి నిలపాల్సి వుంటుందని ప్రముఖ కాలమిస్ట్, మార్కెటింగ్ కన్సల్టెంట్ Mrs.Margo Trott Collins సలహా ఇస్తారు. TopResume అనే website కు వ్యాసం రాస్తూ ఆమె ఈ క్రింది విధంగా సూచనలు చేశారు. 1.తమ నైపుణ్యాలు పట్ల, పని సామర్థ్యం పట్ల నిజాయితీ కలిగి లోపాలను



**ఎవరైతే**

**పరిస్థితులకు ధైర్యగా ఎదురీది ఫలితాలను సాధిస్తారోఅతనే, ఆవిడే స్టార్ కాగలరు. అందుకే ఇంగ్లీషులో STAR అనే అబ్రివేషన్‌కు Situation Task Action Result అనే అర్థ విస్తరణ ఉంది. Wisdom ఎంతోమందికి ఉంటుంది. Stardom కొద్దిమందికే ఉంటుంది. కెరీర్ గ్యాప్‌లో Stardomను అందుకునేందుకు కావాల్సిన మాడ్యూ ల్స్‌ను యువతీయువకులు రూపొందించు కోవాలి. సానబట్టుకోవడం అంటారే అదే కెరీర్ బ్రేక్‌లో ఎవరైనాచేయాల్సింది.**

సరిద్దుకోవాలి (Honest really is best policy),2. సామాజిక సంబంధాలు కుంటు వడకుండా చూసుకోవాలి (Don't stop networking), 3.సామాజిక సంబంధా లను విస్తృత పరచుకోవాలి (Expand your network), 4.సత్య వర్తనం అలవరచు కోవాలి (Own your truth), 5.క్రమేపి ఆవహించే ఉద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి (Keep up amotions rou- tine), వృత్తి ఉద్యోగ సంస్థలతో బాంధవ్యం మరువరాదు (Concentrate on the connection), 7.హానికరంగానో శత్రుపూర్వకంగానో అసలు వ్యవహరించ రాదు (Don't bitter). ఈ సూచనలను గమనిస్తే వృత్తి ఉద్యోగ నిర్వహణలో నైపుణ్యాలు సామర్థ్యాలతో పాటు సంస్థాగత సంబంధ బాంధవ్యాలు కూడా కీలకమని తెలుస్తున్నది.అంటే కృత్రిమ మేధస్సు (Artificial intelligence) ఎంత అవసరమో, సామాజిక మేధస్సు (Social Intelligence) కూడా అంతే పెద్ద ఎత్తున అవసరమని యువత గుర్తించాలి. ఈ సందర్భంలో STAR అనే పదాన్ని మీ ముందు పెడుతున్నాను."అది అతని స్టార్, అతని స్టార్ తిరిగింది.స్టార్ ఉండాలి" వి జేతల విషయంలో ఇట్లాంటి మాటలు వింటుంటాం. మరి ఎవరు స్టార్ కాగలరు? అంటే ఎవరైతే పరిస్థితులకు ధైర్యగా ఎదురీది ఫలితాలను సాధిస్తారో అతనే, ఆవిడే స్టార్ కాగలరు.

అందుకే ఇంగ్లీషులో STAR అనే అబ్రివేషన్‌కు Situation Task Action Result అనే అర్థ విస్తరణ ఉంది. Wisdom ఎంతోమందికి ఉంటుంది. Stardom కొద్దిమందికే ఉంటుంది. కెరీర్ గ్యాప్‌లో Stardom ను అందుకునేందుకు కావాల్సిన మాడ్యూ ల్స్‌ను యువతీయువకులు రూపొందించు కోవాలి. సానబట్టుకోవడం అంటారే అదే కెరీర్ బ్రేక్‌లో ఎవరైనా చేయాల్సింది. అన్ని అర్హతలున్నప్పటికినీ ఒక సగటు ఉద్యోగం దొరకాలంటేనే ఐదారు నెలల కాలం నిరీక్షించాల్సిన పరిస్థితి ఉంటే, జాబ్ బ్రేక్ తీసుకునే వాళు తిరిగి నచ్చిన చోట, నచ్చిన జీతభత్యాలతో నచ్చిన ఉద్యోగంలో చేరాలంటే Mental raodblocks ను Textual roadblocksను సమూలంగా ఛేదించుకొని వ్యక్తిత్వాన్ని అత్యంత తాజా పరచుకుంటేనే సాధ్యం.






epaper.navatelangana.com

సందర్భం

# లతా గాత్రం స్వర రాగ గంగాప్రవాహం



**ఏడు దశాబ్దాల స్వర రాగ గంగాప్రవాహం ఆమెది. ఆమె గాత్రానికి మురిసిపోని మది లేదు. ఎన్నో అద్భుతమైన పాటలకు ప్రాణం పోసి, సంగీతానికి సరిహద్దుల్లేవని నిరూపిస్తూ తన మధురమైన స్వరంతో ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న 'ఇండియన్ నైటింగెల్ లతా మంగేష్కర్' నర్గీస్ నుండి ప్రీతి జింటా వరకు అనేకమంది నటీమణులకు పాటలు పాడింది. అది యుగళ గీతమైనా... జానపదమైనా...గజల్ గానమైనా..ఖవ్వాలి రాగమైనా ....భక్తి గీతమైనా ఆమె గొంతులో అలవోకగా సాగాయి... ఎలాంటి సాహిత్యానికైనా తన స్వరంతో పట్టంకట్టిన అపురూప గాన గీతిక లతా మంగేష్కర్ 1948 నుంచి 1978 వరకు 50వేలకు పైగా పాటలు పాడిన ఏకైక గాయనిగా 'గీన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్' లో పేరు సంపాదించుకుని, గానకోకిల అనే బిరుదును సొంతం చేసుకుంది. భారత ప్రభుత్వంచే 1969లో పద్మభూషణ్, 1999లో పద్మవిభూషణ్, 2001లో భారతరత్న వంటి అత్యున్నత పురాస్కారాలు అందుకున్న లతా మంగేష్కర్ వ్యక్తిగత జీవితం మాత్రం అసంపూర్ణంగానే మిగిలిపోయింది.**




**-పొన్నం రవిచంద్ర,**
9440077499


లతా 1929 సెప్టెంబరు 28న సుప్రసిద్ధ సంగీతకారుడు 'దీనానాథ్ మంగేష్కర్' కు పెద్ద కుమార్తెగా జన్మించింది. ఆమె బాల్యమంతా కష్టాలు కన్నీళ్ళతో గడిచిపోయింది. ఐదో ఏటనే తండ్రి దగ్గర సంగీతంలో ఓనమాలు నేర్చుకున్న లతా, ఆ తర్వాత ప్రముఖ హిందుస్థానీ సంగీత విద్వాంసులు అమన్ అలీ ఖాన్ వద్ద శిష్యరికం చేసింది.. 13 ఏండ్ల వయసులోనే 1942లో తండ్రి చనిపోవడంతో అప్పటి నుంచే కుటుంబ పోషణ భారం లతాపై పడింది.దీంతో సినీరంగంలోకి ప్రవేశించి లతా మంగేష్కర్ మొదటి సారిగా మరాఠి చిత్రంలో పాడారు. అయితే ఈ చిత్రం విడుదలయ్యే సమయానికి ఆమె పాటను తొలగించారు. లతా కెరియర్ మొదట్లో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు 1942లో మరాఠీ చిత్రం పహ్లే మంగళ గౌర్లో కథానాయిక చెల్లెలుగా నటించి రెండు పాటలు పాడింది. ఆ తర్వాత 1943లో చిముక్లా సుసార్, 1944లో గజెభావు చిత్రాలలో నటించింది. 1946లో జీవన్ యాత్ర, 1948లో మందిర్ వంటి చిత్రాలలో నటించింది. ఆ కాలంలో ఖుర్షీద్, నూర్జహాన్, సురయాలు గాయనీలుగా వెలుగుతున్నారు.

గులాం హైదర్ ప్రోత్సహంతో లతా గాయనిగా తన ప్రస్థానాన్ని 1947లో 'మజ్ బూర్' చిత్రంతో 'దిల్ మేరా తోడా' పాట పాడారు. అయితే ఈ పాట విన్న వారంతా లతాను విమర్శించారు. ఆ విమర్శలను చాలెంజ్‌గా తీసుకున్న లతా ఉర్దులో సంగీత శిక్షణ తీసుకున్నారు. దేశ విభజన కాలంలో ఖుర్షీద్, నూర్జహాన్‌లు పాకిస్థాన్ వెళ్లడం, ఆ సమయంలో నేపథ్య సంగీతానికి ప్రాధాన్యత పెరగడంతో లతా గాయనిగా ఉన్నత శిఖరాల్ని అందుకోవడానికి దోహదం చేశాయి. లతకు సంగీత దర్శకుడు గులాం హైదర్ గాయనిగా అవకాశం కల్పించగా, ప్రముఖ సంగీత దర్శకుడు సి.రామచంద్ర లతా పాటను హిమాలయ శిఖరాలంత పైకి చేర్చారు. సినీ నేపథ్య గానంలో శిఖరాగ్రాన చేరిన లతాకి 'మహల్' సినిమాతో మంచి గుర్తింపు వచ్చింది. ఈ సినిమాలో ఆయేగా ఆయేగా.. పాటతో లతా దశ తిరిగింది. 'మహల్' సినిమా హిట్ కావడంతో లతాకి వెనుదిరిగి చూసుకోలేదు. ఆ తర్వాత వచ్చిన 'ఆగ్', 'శ్రీ 420', 'చోరి చోరి', 'హైవే నెంబర్ 44', 'దేవదాస్' వంటి చిత్రాలు లతాని బాలీవుడ్‌లో తిరుగులేని గాయనిగా నిలబెట్టాయి.;;1960లో నౌషాద్ అలీ సంగీతంలో వచ్చిన 'మొఘల్-ఏ-ఆజమ్' సినిమాలో పాడిన 'ప్యార్ కియాతో డర్నా క్యా పాట' లతా మంగేష్కర్ ఖ్యాతిని శిఖరాగ్రానికి;చేర్చింది. సంగీతంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన లతా 1990లో సొంత ప్రొడక్షన్ హౌస్‌ను స్థాపించారు. ఈ సంస్థ గుల్జార్ దర్శకత్వంలో 'లేఖిని' మూవీ తీశారు. ఈ మూవీలో పాడిన పాటకు గానూ లతాకి నేషనల్ అవార్డు వరించింది. రాజశ్రీ ప్రొడక్షన్‌లో లత పాడిన పాటలు బాలీవుడ్‌లో ఇప్పటికీ ఎవర్ గ్రీన్ గా నిలిచాయి. "మైనే ప్యార్ కియా, హమ్ ఆప్కే హై కౌన్" సినిమాల్లో.. లతా పాడిన పాటలను హమ్ చేయని సంగీతాభిమాని లేరంటే అతిశయోక్తి కాదు.ఈ తరం హీరోయిన్స్ కు సరిపోయే గళం ఆమె సొంతం. తరాలు మారినా.. చెక్కు చెదరని ఆ స్వరానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. మణిరత్నం, షారూఖ్, రెహ్మాన్ కాంబీనేషన్ లో వచ్చిన 'దిల్ సే' సినిమాలో 'జియా జిలే' పాట లతా స్వరం అందించిన సర్వ కళల్లో ఒక్కటి.

లతా మంగేష్కర్ సినీ నిర్మాతగా 1953లో మరాఠీలో




epaper.navatelangana.com

'వాదల్', 1954లో 'కాంచన్ గంగా', హిందీలో 'ఝూంఝుర్', 'లేకిన్' చిత్రాలను నిర్మించారు. ఆమె సంగీత దర్శకురాలిగా 'రాంరాంపహునా', 'మొహిత్యాంచి మంజుల', 'మరాఠా టిటుకమేల్ వాలా', 'స్వాధూ మాన్ సే' వంటి కొన్ని చిత్రాలకు పనిచేశారు. ఎన్నో అద్భుత గీతాలకు తన స్వరంతో ప్రాణ ప్రతిష్ఠ చేసిన లతా మంగేష్కర్ 2009లో వచ్చిన 'జైల్' సినిమాలోని 'డాటా సున్ లే' అనే పాటతో తన కెరీర్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసారు. ఆ తర్వాత అన్నీ గజల్స్, భక్తి పాటలే పాడారు. 2010 నుంచి వచ్చిన పాటల్లో సాహిత్యం బాగోలేదని, పైగా బూతు పాటలు ఎక్కువవుతున్నాయని ఎన్నోసార్లు ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తాను సినిమాలకు పాటలు పాడటం ఆపేశానని పలు సందర్భాలలో పేర్కొన్నారు.

**2013లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమెకు దీనికి సంబంధించిన ఒక ప్రశ్న ఎదురైంది. మీ జీవితంలో ఉన్న ఆ లక్కీ వ్యక్తి ఎవరు? అని ఆమెను అడగ్గా... కొన్ని విషయాల గురించి కేవలం మన మనసుకు మాత్రమే తెలుసని... ఆ విషయాన్ని తనలోనే ఉంచుకోనివ్వాలని ఆమె చెప్పారు. 'పెళ్లి ఎందుకు చేసుకోలేదని అందరూ నన్ను అడుగుతుంటారు. దీనికి సమాధానంగా నేను ఏం చెపుతానంటే... దేవుడు నాకు ఒక పని ఇచ్చాడు. ఆయన ఇచ్చిన పనితో నేను చాలా తృప్తిగా ఉన్నా. అందరి మాదిరిగానే నాక్కూడా కొన్ని బాధాకరమైన అనుభవాలు ఉన్నాయి. అయితే నా బాధలు తాత్కాలికమే. నేను భరించలేనిది ఏదైనా ఉందా అంటే... ఇతరులు బాధపడుతుంటే నేను చూడలేను. కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయడం ద్వారా నేను ఆనందంగా ఉంటా' అని చెప్పారు.**

## తెలుగులో పాడింది మూడు పాటలే

ఏడు దశాబ్దాలకు పైగా ఎన్నో భాషల్లో 50 వేలకు పైగా పాటలు పాడిన లతా మంగేష్కర్‌కు తెలుగు సినీ పరిశ్రమతో మాత్రం అనుబంధం తక్కువ అనే చెప్పాలి. ఎందుకో మరి లతా తెలుగులో తక్కువగానే పాటలు పాడారు. ఇంకా చెప్పాలంటే కేవలం మూడు పాటలే అయినా కూడా అవి ప్రేక్షకుల మదిలో అలా నిలిచిపోయాయి. 1955లో ఏఎన్నార్, సావిత్రి నటించిన సుసర్ల దక్షిణామూర్తి సంగీతంలో వచ్చిన 'సంతానం' చిత్రంలో 'నిదురపోరా తమ్ముడా' లతా పాడిన తొలి తెలుగు పాట. ఆ పాట ఇప్పటికీ నిత్య నూతనమే. ఆమె స్వరంలో పాట వింటుంటే నిద్ర వచ్చేస్తుందంతే. అంత మనోహరంగా ఆ పాటను పాడారు లతా మంగేష్కర్. ఆ తర్వాత 1965లో ఎన్టీఆర్, జమున నటించగా సాలూరి రాజేశ్వరరావు సంగీత సారథ్యంలో వచ్చిన 'దొరికితే దొంగలు' సినిమాలో 'శ్రీ వేంకటేశా..' అనే పాటను ఆలపించారు. ఇక తెలుగులో చివరి సారిగా పాడిన పాట 1988లో నాగార్జున, శ్రీదేవి జంటగా కె. రాఘవేంద్రరావు దర్శకత్వంలో వచ్చిన 'ఆఖరి పోరాటం' సినిమాలోని 'తెల్లచీరకు' పాటను ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పాడారు. ఈ సినిమాకు ఇళయరాజా సంగీతం అందించారు. ఈ మూడు పాటలు మినహా లతా తెలుగులో మరే పాటలు పాడలేదు. ఆమెతో పాడించాలని ప్రయత్నించినా కూడా కుదర్లేదు.

## జీవితాంతం ఒంటరిగానే జీవించిన లతా

లతా మంగేష్కర్ లైఫ్‌స్టైల్ చాలా భిన్నమైనది. ఆమె తోబొట్టువులయిన మీనా, ఆశా భోంస్లే, ఉషా, హృదయనాథ్‌లు పెళ్లి చేసుకున్నా.. లతా మాత్రం పెళ్లికి దూరంగానే ఉన్నారు. జీవితాంతం బ్రహ్మచారిణిగానే ఉన్నారు. తన చిన్న వయసులోనే తండ్రి చనిపోవడంతో కుటుంబ బాధ్యతలను ఆమె భుజాన వేసుకున్నారు. నలుగురు తోబుట్టువుల మంచి చెడ్డలను ఆమే చూసుకున్నారు. కెరీర్‌తో పాటు, కుటుంబ బాధ్యతలతో ఆమెకు పెళ్లి గురించి ఆలోచించే సమయమే లేక, జీవితాంతం ఒంటరిగానే జీవించింది. ఇందుకు కారణం ఏమిటని చాలా మంది ఆమెను ప్రశ్నించారు. కానీ, పెళ్లిపై ఆమె ఎప్పుడూ నేరుగా సమాధానం చెప్పలేదు. అయితే, ఆమె ఒంటరిగా ఉండిపోవడానికి కారణం.. బిజీ లైఫ్, కుటుంబ బాధ్యతలు మాత్రమే కాదని, ఓ ప్రముఖ క్రికెటర్‌తో ప్రేమే కారణమని ఒక కథ ప్రచారంలో ఉండగా, లతా గాయనిగా ఉన్నత శిఖరాలు అందుకోవడానికి దోహదపడిన ప్రముఖ సంగీత దర్శకుడు సి.రామచంద్రతో ప్రేమకథ అసంపూర్ణంగా మిగిలిపోయి ద్వేషంగా మారడం వల్లేనన్న మరో కథనం కూడా ఉంది. వీటితో పాటు ప్రముఖ సంగీత విద్వాంసుడు భుపేన్ హజారికతో సంబంధం ఉందనే వార్తలు వెలువడ్డాయి. హజారిక మాజీ భార్య ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. లతాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఆమె కామెంట్లపై లతా కూడా ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. హజారిక సన్నిహితురాలు, దర్శకురాలు కూడా ఈ విషయాన్ని ఖండించారు. ఇలా హైప్రొఫైల్ వ్యక్తులతో ఆమెకు ప్రేమ కథలు ఉన్నట్టు ఆ రోజుల్లో ప్రచారం జరిగింది. అయితే, ఏరోజు కూడా ఆమె వాటి గురించి మాట్లాడలేదు. రంగుల ప్రపంచంలో ప్రేమ, పెళ్లిల్లు, స్పర్థలు, వివాదాలు సాధారణమే. సాధారణంగా లతా మంగేష్కర్ చాలా మృదువైన స్వభావం గలవారు. ముక్కుసూటి మనిషి కూడా. సౌమ్యంగా ఉండే ఆమె వివాదాలకు చాలా దూరంగా ఉండేవారు. దీంతో, ఆ వార్తలు తర్వాత కనుమరుగయ్యాయి. 2013లో ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆమెకు దీనికి సంబంధించిన ఒక ప్రశ్న ఎదురైంది. మీ జీవితంలో ఉన్న ఆ లక్కీ వ్యక్తి ఎవరు? అని ఆమెను అడగ్గా... కొన్ని విషయాల గురించి కేవలం మన మనసుకు మాత్రమే తెలుసని... ఆ విషయాన్ని తనలోనే ఉంచుకోనివ్వాలని ఆమె చెప్పారు. పెళ్లి, పిల్లలు లేకుండా జీవితానికి సంపూర్ణత్వం ఉండదనే మరో ప్రశ్నకు సమాధానంగా... ప్రజలు ఎన్నో మాట్లాడుకుంటుంటారని... అలాంటి వాటిని పట్టించు కోకూడదని అన్నారు. వాటిని పట్టించుకుంటూ పోతే జీవితాన్ని సంతోషంగా గడపలేమని చెప్పారు. నెగెటివ్ ఎనర్జీలను మన దగ్గరకు రానివ్వకూడదని, తాను ఎప్పుడూ ఇదే చేశానని తెలిపారు. మరో ఇంటర్వ్యూలో లతా మంగేష్కర్ మాట్లాడుతూ, 'పెళ్లి ఎందుకు చేసుకోలేదని అందరూ నన్ను అడుగుతుంటారు. దీనికి సమాధానంగా నేను ఏం చెపుతానంటే... దేవుడు నాకు ఒక పని ఇచ్చాడు. ఆయన ఇచ్చిన పనితో నేను చాలా తృప్తిగా ఉన్నా. అందరి మాదిరిగానే నాక్కూడా కొన్ని బాధాకరమైన అనుభవాలు ఉన్నాయి. అయితే నా బాధలు తాత్కాలికమే. నేను భరించలేనిది ఏదైనా ఉందా అంటే... ఇతరులు బాధపడుతుంటే నేను చూడలేను. కష్టాల్లో ఉన్న వారికి సాయం చేయడం ద్వారా నేను ఆనందంగా ఉంటా' అని చెప్పారు.

## పట్టుదల, అహం, గెలవాలన్న మొండితనం లతా నైజం

లతాలో తెలిసిన మనిషి ఎంత ఉన్నదో.. తెలియని మనిషి అంతే ఉన్నది. పట్టుదల, గెలవాలన్న మొండితనం. తన సామర్థ్యం తనకు తెలుసు కనుక మిగిలిన వారు అక్కర్లేదన్నంత



epaper.navatelangana.com

అహం. పొగడ్తలు ఆమెకే. విమర్శలూ ఆమెకే. లతా చిన్నా పెద్ద; తగాదాలు పెట్టుకోని సంగీత దర్శకులు లేరు. సి.రామచంద్ర, ఎస్.డి.బర్మన్‌లను ఆమె కొన్నాళ్లు బాయ్‌కాట్ చేసింది. పాట పాడి రెమ్యూనరేషన్ తీసుకున్నాక ఇక దాని సంగతి పట్టించుకోవాల్సిన పని లేదు అని రఫీ అభిప్రాయం. కాని రికార్డులు అమ్ముడైనంత కాలం రాయల్టీ ఇవ్వాల్సిందే అని లతా వ్యాపారసూత్రం. తన మాటను పడనివ్వడం లేదని రఫీతో కొన్నాళ్లు పాడటం మానేసింది. ఆమె దగ్గర చాలా పదునైన వ్యంగ్యం ఉంది. శంకర్; జైకిషన్‌లోని శంకర్ గాయని శారదతో పాటలు పాడించడం ఆమెకు ఇష్టం లేదు. శారద, శంకర్ సన్నిహితం అని ఆమెకు తెలుసు. 'ప్రేమ గుడ్డిదని తెలుసుగాని చెవిటిదని మొదటిసారి తెలుసు కున్నాను' అని కామెంట్ చేసింది శారద అపస్వరాలను శంకర్ భరిస్తున్నాడు అనే అర్థంలో.., తండ్రి మరణించి కుటుంబం నానా కష్టాల్లో ఉండగా చెల్లెలు ఆశా భోంస్లే తమ మేనేజర్ గణపత్ రావు భోంస్లేతో పెళ్లి పేరుతో వెళ్లిపోవడం లతా అసలు సహించలేదు. ఎన్నో ఏండ్లు ఆశాను దూరం పెట్టింది. భర్త ఇంటి నుంచి ఆశా పారిపోయి వచ్చినా కనికరించలేదు. వాళ్లిద్దరూ డ్యూయెట్స్ పాడాల్సి వచ్చినప్పుడు లతా ఆశా ముఖం చూడకుండా డైరీ అడ్డు పెట్టుకుని పాడేది. క్యాబరే పాటలు చేస్తున్న నటి 'హెలెన్' తనకు లతా పాడదు కాబట్టి ఆశాను గాయనిగా నిలబెట్టింది.

ముంబైలో కొత్త గాయనీలు వీరి ప్రాభవం వల్ల ఊపిరి పీల్చడానికి ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా లతాకు భయపడి ఇండస్ట్రీ కొత్త గాయనిలకు అవకాశం ఇచ్చేదీ కాదు. దీంతో ఆ రోజుల్లో "సుమన్ కల్యాణ్‌పూర్, హేమలత, వాణి జయరామ్" దాదాపుగా ముంబై ఖాళీ చేశారు. గాయని నాజియా హసన్ 'ఆప్ జైసా కోయి మేరే జిందగీ మే ఆయే' పాడితే ఆ ఫ్రెష్‌నెస్‌కు నాజియా దుమారానికి లతా బెంబేలెత్తిందని అంటారు. లతా 'అనురాధా పౌడ్వాల్' కు అవకాశాలు రాకుండా చూసిన, టి సిరిస్ 'గుల్షన్ కుమార్' అండతో నెగ్గుకొని వచ్చింది. లతా కొంత దారి ఇచ్చింది అల్కా యాగ్నిక్, కవితా కృష్ణమూర్తిలకే. ఇప్పటి కాలంలో శ్రేయ ఘోషాల్, సునిధి చౌహాన్ ఇష్టం అని ఆమె చెప్పుకుంది. లతా తన పాటలు తాను వినదు... తప్పులు కనపడతాయని. ఎప్పుడైనా తానే పాడిన మీరా భజన్స్ మాత్రం వింటానని చెప్పుకుంది.;లతా తన ఇంటి ఎదురుగా ఉన్న రోడ్డు మీద ఫ్లై ఓవర్ వేయడానికి ఒప్పుకోలేదు... ట్రాఫిక్ అంతరాయం అని. ముంబై ఖాళీ చేస్తాను అనంటే ప్రభుత్వం వెనక్కు తగ్గింది.;ఇంత మొండితనం ఉన్న లతా అంతే మొండితనంతో తండ్రి పేరున 'దీనానాథ్ మంగేష్కర్ హాస్పిటల్, ను కట్టి ప్రజలకు అప్పజెప్పింది.



## ఫిబ్రవరి 6న తుది శ్వాస విడిచిన లతా

**ఎవరి పేరు చెబితే పాట సైతం పరవశించిపోతుందో.. ఎవరి గొంతులో రాగం తుల్లిపడుతుందో.. పల్లవి పరితపిస్తుందో.. ఆ గొంతే మూగబోయింది. ఈ ఏడాది ఫిబ్రవరి 6న సంగీతానికి చీకటి దినంగా మిగిల్చి, భారతీయ సినీ నేపథ్య సంగీతానికి చిరునామాగా మారిన గాన కోకిల లతా మంగేష్కర్ తుది శ్వాస విడిచారు.**

### లతా మంగేష్కర్‌ను వరించిన అవార్డులు

1947 సంవత్సరంలో 'మజ్ బూర్' సినిమాతో గాయనిగా ప్రస్థానం ప్రారంభించిన లతా మంగేష్కర్ అతి తక్కువ కాలంలోనే తన ప్రతిభతో ఉన్నత శిఖరాల్ని అధిరోహించారు. అలా వేలాది పాటలు పాడిన లతా మంగేష్కర్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చోటు సంపాదించుకున్నారు. అంతేకాదు గాన కోకిలగా పేరు దక్కించుకున్న లతా మంగేష్కర్ భారతీయ సినీ రంగానికి చేసిన విశిష్ట సేవలకు భారత అత్యున్నత పురస్కారమైన 'భారత రత్న' అవార్డుతో సత్కరించింది. అలాగే పద్మ భూషన్, పద్మ విభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో పాటు జాతీయ అవార్డులు ఆమెను వరించాయి. మూడు జాతీయ చలనచిత్ర అవార్డులు, 15 బెంగాల్ ఫిల్మ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ అవార్డులు, నాలుగు ఫిల్మ్‌ఫేర్ బెస్ట్ ఫిమేల్ ప్లేబ్యాక్ అవార్డులు, రెండు ఫిల్మ్‌ఫేర్ స్పెషల్ అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు అందుకున్నారు. ఎంఎస్ సుబ్బులక్ష్మీ తర్వాత భారత ప్రభుత్వం నుండి ఎక్కువ అత్యుత్తమ పురస్కారాలు అందుకున్న అరుదైన గాయకురాలిగా కీర్తి గడించారు. 1989లో సంగీత నాటక అకాడమీ, ఖైరాఘర్‌లోని ఇందిరా కళా సంగీత విశ్వవిద్యాలయం, కొలాపూర్‌లోని శివాజీ విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేట్‌లను సైతం అందుకున్నారు. ఏడు దశాబ్దాల కెరీర్‌లో భారతీయ సంగీత పరిశ్రమకు ఆమె చేసిన సహకారం నైటింగేల్ ఆఫ్ ఇండియా, వాయిస్ ఆఫ్ ది మిలీనియం, క్వీన్ ఆఫ్ మెలోడీ వంటి గౌరవ బిరుదులను పొందింది. 2009లో మంగేష్కర్‌కు ఫ్రెంచ్ లెజియన్ ఆఫ్ హానర్, ఫ్రాన్స్ అత్యున్నత స్థాయి అధికారి బిరుదు లభించింది. 2012లో ఔట్‌లుక్ ఇండియా గ్రేటెస్ట్ ఇండియన్ పోల్‌లో మంగేష్కర్ పదవ స్థానంలో నిలిచారు. 1984లో మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమె గౌరవార్థం లతా మంగేష్కర్ అవార్డును నెలకొల్పింది.;మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం కూడా 1992 లో లతా మంగేష్కర్ పేరిట అవార్డును ఏర్పాటు చేసింది.

### అందరికంటే అధిక రెమ్యునరేషన్

లతా మంగేష్కర్ 1950ల కాలంలో ఒక్కో పాటకు సుమారు 500 రూపాయల పారితోషికాన్ని అందుకునేవారట. అప్పట్లో ఆశా భోస్లే సహా పేరున్న నాటి గాయనీ, గాయకులకు సైతం 150 రూపాయలు ఇచ్చేవారట. కానీ ఆ సమయంలో కూడా లతాకి అందరికంటే అత్యధిక రెమ్యునరేషన్ ఇచ్చేవారని స్వయంగా ఆశా భోస్లే ఓ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మొదట్లో 25 రూపాయలతో ప్రారంభమైన లతా సంపాదన. వందల కోట్లకు చేరుకుంది. ఆమెకు ముంబై సహా పలు కొన్ని నగరాల్లో విలాసవంతమైన భవనాలు, లగ్జరీ కార్లు ఉన్నాయి. లతా చనిపోయే నాటికి ఆమె ఆస్తుల విలువ సుమారు రూ. 300 కోట్లకు పైగానే ఉందని సమాచారం. ■



epaper.navatelangana.com

# ప్రేమ దీవులు




తవారువా దీవి, ఫిజీ

ప్రేమ కళ్లతో చూస్తే ప్రకృతి కూడా హృదయాకారంలో మనసును తాకుతుంది. అందుకే కవులు అనేక కల్పనలతో ఊహలతో ప్రేమ సాహిత్యాన్ని ప్రకృతిని జత కట్టేస్తుంటారు. మబ్బులతో ప్రేయసికి ప్రేమ లేఖల్ని రాసేస్తుంటారు. ఇలాంటి ఊహలు, కల్పనలు, సింబాలిక్ 'లవ్ ఐ' అక్కర లేకుండానే ప్రకృతి లవ్ సింబల్‌ను ప్రకటించేస్తుంటుంది. అది కూడా చాలా పెద్ద మనసు చేసుకుని. అయితే వీటిని ఆకాశంలోంచి చూసి ప్రేమించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి హృదయాకారంలో కనిపించే సముద్ర దీవులు, పర్వత సరస్సులను చూడండి. వీటిని పైనుంచి ఫొటోలు తీస్తే ఇలా కనిపిస్తాయి. మేఘాలలో తేలిపోతూ చూడటమెలానా అంటే ప్రేమికుడికి, భావకుడికి రెక్కలతో పనేముంటుంది.. చెప్పండి!



మేక్ పీస్ దీవి, ఆస్ట్రేలియా



హార్బర్ దీవి, అమెరికా



కొరాజొన్ దీవి, అర్జెంటినా



తుపాయ్ దీవి, ఫ్రెంచ్ పాలినేషియా

epaper.navatelangana.com